అచల గురుమాతాజీ సమేత అచల గురూజీ
వారి అఖండ పరిపూర్ణ ఆశీస్సులతో



అచలగురు మాతాజీ శీలం సూర్యకాంతమాంబ సమేత
అచలగురూజీ వెంకటదాసార్యులు

సత్య దీపిక

ఉదయం

తెలుగు దినపత్రిక

SDU NEWS
SATHYA DEEPIKA UDAYAM
PLEASE SUBSCRIBE | SHARE | LIKE

ప్రచురణ : అమలాపురం | సంపుటి : 01 | సంచిక : 115 | గురువారం 29-10-2026 | ఎడిటర్: ఎస్.ఎస్ రావు | పేజీలు : 04 | వెల : 3-00

ప్రగతిపై ప్రధాని మోడి

సిఎస్ లతో వీడియో సమావేశం



- ప్రగతి ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేయాలి: ప్రధాని మోదీ
- రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష
- ఎర్రుపాలెం--అమరావతి--నంబూరు రైల్వే లైన్ భూసేకరణ వేగవంతం చేయాలి
- నవంబర్, డిసెంబర్ నెలల్లో భూసేకరణ పూర్తి చేస్తాం: సీఎస్ సాయి ప్రసాద్
- నక్కపల్లి బల్క్ డ్రగ్ పార్కు పనులు వేగవంతం చేయాలని ఆదేశం
- విశాఖపట్నం పీఎం ఏక్తా మాల్ నిర్మాణ పురోగతిపై సమీక్ష
- పీఎం సేతు, ఐటీఐ ఎకోసిస్టమ్ అభివృద్ధిపైనా చర్చ
- కీలక ప్రాజెక్టుల అమలుపై రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రధాని దిశానిర్దేశం

మిగతా 2లో

తక్షణం సాధారణ పరిస్థితులు నెలకొల్పాలి

మొదటి పేజీ తరువాయి



- తుపాను ప్రభావిత గ్రామాల్లో తక్షణమే సాధారణ పరిస్థితులు నెలకొల్పాలి: పవన్ కళ్యాణ్
- మౌలిక వసతుల పునరుద్ధరణ పనులను వేగవంతం చేయాలి
- చీకటి పడేలోపు వీధి దీపాల మరమ్మతులు పూర్తి చేయాలి
- విద్యుత్ శాఖతో సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలు వేగవంతం చేయాలి
- లోతట్టు ప్రాంతాల్లో నీటి నిల్వలు తొలగించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలి
- మౌలిక వసతుల పునరుద్ధరణకు ప్రాధాన్యం ఇవ్వాలి
- తాగు నీటి సరఫరా, డ్రైయిన్ల ప్రవాహాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలి

అమరావతి, **సత్యదీపిక ఉదయం** అర్నబ్ తుపాను ప్రభావిత గ్రామాల్లో సాధారణ పరిస్థితులు నెలకొనేలా మౌలిక సదుపాయాల పునరుద్ధరణ పనులు వేగవంతం చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ అధికారులకు ఆదేశించారు. తుపాను కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పడిన ఇబ్బందులు, రహదారులపై పడిన



ఆర్నాబ్ తుఫానుతో రైతులకు తీవ్ర నష్టం

- రాష్ట్రంలో 2.24 లక్షల హెక్టార్లలో నీటమునిగిన, దెబ్బతిన్న పంటలు
- 14 జిల్లాల్లో సుమారు 3.45 లక్షల మంది రైతులపై తుఫాను ప్రభావం
- కేంద్ర ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం అందించాలి
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

2లో

సర్ ప్రక్రియపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు



మిగతా 2లో

- ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు
- ఫామ్-6, ఫామ్-8 దరఖాస్తులకు గడువు విధించొద్దు
- ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులకు నిరంతరం దరఖాస్తుల స్వీకరణ
- ఫామ్ నింపలేదనే కారణంతో ఓట్లు తొలగించడం సరికాదు
- ఇప్పటికే ఓటు ఉన్నవారు ఫామ్-6 ఎందుకు నింపాలి?

పోలీసు సేవల్లో పారదర్శకతకు కొత్త అడుగు..

- ప్రజల అభిప్రాయాల కోసం సిటిజన్ ఫీడ్‌బ్యాక్ సెంటర్ ఏర్పాటు
- రాష్ట్రవ్యాప్తంగా 35 భరోసా కేంద్రాలు ఒకే డిజిటల్ వేదికపైకి
- ప్రజలకు అందుబాటులోకి సీఐడీ ప్రత్యేక వెబ్‌సైట్
- జైళ్ల నుంచి ఖైదీల విడుదలపై పోలీసులకు ఎస్ఎంఎస్ అలర్ట్స్
- నేర నియంత్రణకు జైల్ రిలీజ్ మానిటరింగ్ సిస్టమ్
- కేవలం 15 సెకన్లలో ముఖ గుర్తింపు.. కొత్త యాప్‌తో సులువు
- మొబైల్ ఫోన్లతోనే వేలిముద్రల సేకరణ.. వేగంగా ఆధారాలు
- దర్యాప్తు అధికారుల కోసం ఐదు సంపుటాల్లో ఎస్ఓపీలు
- ఏఐ విశ్లేషణతో నేర నెట్‌వర్క్‌ల గుర్తింపునకు అవకాశం

11. మహిళలు, పిల్లల భద్రతకు భరోసా సాఫ్ట్‌వేర్‌తో మెరుగైన పర్యవేక్షణ



2లో

ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించటమే లక్ష్యంగా పనిచేశాం

- అధికార యంత్రాంగం, సిబ్బంది వేగంగా స్పందించారు
- బాధితులకు తక్షణ ఆర్థిక సహాయం అందిస్తాం
- తుఫాన్ నష్టంపై కేంద్రానికి ప్రాథమిక నివేదిక
- సహాయక చర్యల్లో సాంకేతికతతో సత్ఫలితాలు
- తుఫాను నష్టంపై కేంద్రానికి ప్రాథమిక నివేదిక.. అమిత్ షాతో సీఎం చంద్రబాబు చర్చ
- రాష్ట్రవ్యాప్తంగా 15 వేల విద్యుత్ స్తంభాలు నేలమట్టం
- కోనసీమ, పశ్చిమ గోదావరిలో విద్యుత్ పునరుద్ధరణకు ప్రత్యేక చర్యలు
- తుఫాను మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం
- ముంపు బాధితులకు 25 కిలోల బియ్యం.. షెల్టర్ క్యాంపుల్లో ఉన్నవారికి రూ.1,000 సాయం
- చేనేత కార్మికులు, మత్స్యకారులకు నిత్యావసర సరుకుల పంపిణీ



అమరావతి, **సత్యదీపిక ఉదయం**

అర్నబ్ తుఫాను ప్రభావాన్ని ముందుగానే అంచనా వేస్తూ, మూడు రోజుల్లో ఏడు సమీక్షలు నిర్వహించి, అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడం ద్వారా ప్రాణ, ఆస్తి నష్టాన్ని గణనీయంగా తగ్గించ గలిగామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. రియల్ టైమ్ గవర్నెన్స్ సెంటర్ ద్వారా తుఫాను గమనాన్ని నిరంతరం పర్యవేక్షించడంతో పాటు, జిల్లా కలెక్టర్లు, క్షేత్రస్థాయి అధికారులకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందించామని చెప్పారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు ప్రభుత్వం విశ్రాంతి తీసుకోదని స్పష్టం చేశారు.

మిగతా 2లో

జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల షెడ్యూల్ సవరణ

- పోలింగ్, ఓట్ల లెక్కింపు తేదీలలో మార్పులు
- నవంబర్ 3కి బదులుగా 5వ తేదీన పోలింగ్
- నవంబర్ 5కి బదులుగా 7వ తేదీన ఓట్ల లెక్కింపు
- జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల షెడ్యూల్‌లో రాష్ట్ర ఎన్నికల సంఘం మార్పులు
- రెండు రోజుల పాటు వాయిదా పడిన ఎన్నికల ప్రక్రియ
- కొత్త షెడ్యూల్‌కు అనుగుణంగా ఏర్పాట్లలో నిమగ్నమైన అధికారులు
- తేదీల మార్పును అభ్యర్థులు, ప్రజలు గమనించాలి
- ఎన్నికల నిర్వహణకు కొత్త తేదీల ప్రకారం ఏర్పాట్లు



అమరావతి, **సత్యదీపిక ఉదయం**

ఆంధ్రప్రదేశ్‌లో జరగాల్సిన జిల్లా పరిషత్, మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ (జెడ్పీటీసీ, ఎంపీటీసీ) ఎన్నికలు వాయిదా పడ్డాయి. గతంలో ప్రకటించిన షెడ్యూల్‌లో రాష్ట్ర ఎన్నికల సంఘం మార్పులు చేసింది. పోలింగ్‌తో పాటు ఓట్ల లెక్కింపు తేదీలను కూడా రెండు రోజుల పాటు వెనక్కి జరిపింది. వివరాల్లోకి వెళితే, గతంలో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం నవంబర్ 3వ తేదీన జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్ జరగాల్సి ఉంది. అయితే, తాజా నిర్ణయంతో పోలింగ్ తేదీని నవంబర్ 5వ తేదీకి మార్చారు. అదేవిధంగా, నవంబర్ 5న

- మిగతా 2లో పేజీలో

ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించటమే లక్ష్యంగా పనిచేశాం

రియల్ టైమ్ గవర్నెన్స్ సెంటర్ నుంచి నిర్వహించిన మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ తుఫాను కారణంగా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలకు అత్యంత ప్రాధాన్యమిచ్చామని తెలిపారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నుంచి స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు కార్యాలయాల వరకు అధికారులు, సిబ్బంది రాత్రింబవళ్లు పనిచేశారని పేర్కొన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందుగానే సురక్షిత ప్రాంతాలకు, షెల్టర్ క్యాంపులకు తరలించడంతో పాటు, వారికి అవసరమైన సదుపాయాలు కల్పించామని చెప్పారు. రెస్క్యూ, రిలీఫ్ కార్యక్రమాలు పూర్తిస్థాయిలో కొనసాగుతున్నాయని సీఎం తెలిపారు. పంట నష్టాన్ని మినహాయించి, ఇతర నష్టాలకు సంబంధించి అర్హులైన బాధితులకు గురువారం నుంచే ఆర్థిక సాయం అందించేలా చర్యలు చేపడతామని చెప్పారు. ఈ అంశంపై గురువారం వర్చువల్ కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. తుఫాను వల్ల జరిగిన నష్టంపై ప్రాథమిక అంచనాలను కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తామని తెలిపారు. ఈ మేరకు కేంద్రానికి లేఖ రాయడంతో పాటు కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో ఫోన్‌లో మాట్లాడి తుఫాను తీవ్రత, రాష్ట్రంపై దాని ప్రభావాన్ని వివరించినట్లు చెప్పారు. కొబ్బరి, ఇతర ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లిందని, సమగ్ర నష్ట నివేదికను కూడా త్వరలోనే కేంద్రానికి పంపిస్తామని వెల్లడించారు.

సాంకేతికతతో కచ్చితమైన అంచనాలు:

తుఫాను ప్రభావంతో చెట్లు, విద్యుత్ స్తంభాలు నేల కూలాయని, పలు ప్రాంతాల్లో ఆస్తి నష్టం జరిగిందని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 15 వేల విద్యుత్ స్తంభాలు కూలిపోయినట్లు తెలిపారు. కోనసీమ, పశ్చిమ గోదావరి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలు మినహా మిగతా జిల్లాల్లో విద్యుత్ సరఫరాను పునరుద్ధరించామని పేర్కొన్నారు. ఈ రెండు జిల్లాల్లోనూ ఎల్లుండి సాయంత్రానికి విద్యుత్ సరఫరాను పూర్తిస్థాయిలో పునరుద్ధరిస్తామని వెల్లడించారు. రాష్ట్ర రహదారులు, రహదారుల పై రాకపోకలను బుధవారం రాత్రికే పునరుద్ధరణకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రభావిత ప్రాంతాల్లో తాగునీరు, పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని చెప్పారు. అత్యవసర పరిస్థితుల్లో ఆహారం, ఔషధాలు అందించేందుకు డ్రోన్లను కూడా సిద్ధం చేశామని



వివరించారు. గతంలో తుఫాను హెచ్చరికలు వచ్చినప్పుడు శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకు యంత్రాంగాన్ని అప్రమత్తం చేయాల్సి వచ్చేదని సీఎం గుర్తుచేశారు. ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడంతో తుఫాను ప్రభావం ఏయే ప్రాంతాల్లో ఎక్కువగా ఉంటుందో ముందుగానే గుర్తించి, అక్కడే అధికార యంత్రాంగాన్ని మోహరిస్తున్నామని వివరించారు. ప్రిడిక్షన్, యాక్యురెసీ, క్షేత్రస్థాయిలో అప్రమత్తత అనే విధానాలతో విపత్తును ఎదుర్కొంటున్నామని తెలిపారు.

పోలీసు సేవల్లో పారదర్శకతకు కొత్త అడుగు..
ఏడు డిజిటల్ సేవలు ప్రారంభం

హైదరాబాద్, అక్టోబర్ 28: పోలీసు సేవలను మరింత పారదర్శకంగా, వేగంగా, సమర్థంగా అందించేందుకు తెలంగాణ పోలీసు శాఖ సాంకేతికతకు పెద్దపీట వేస్తోంది. ఇందులో భాగంగా నేర పరిశోధన విభాగం (సీఐడీ) రూపొందించిన ఏడు డిజిటల్ సేవలను డిజిపి సీవీ ఆనంద్ డీజీపీ కార్యాలయంలో ప్రారంభించారు. పౌరుల అభిప్రాయాల సేకరణకు సిటిజన్ ఫీడ్‌బ్యాక్ సెంటర్..పోలీసు సేవలను ఇటీవల వినియోగించుకున్న ప్రజల నుంచి నేరుగా అభిప్రాయాలు తెలుసుకునేందుకు సిటిజన్ ఫీడ్‌బ్యాక్ సెంటర్ (సీఎఫ్‌సీ)ను ఏర్పాటు చేశారు. పిటిషన్లు, ఎఫ్ఐఆర్‌ల నమోదు, ఈ-చలాన్లు, పాస్‌పోర్టు వెరిఫికేషన్ సేవలపై ప్రజల స్పందనను ఈ కేంద్రం సేకరిస్తుంది.

భరోసా కేంద్రాలకు డిజిటల్ సేవలు..

మహిళా భద్రతా విభాగం రూపొందించిన 'భరోసా' సాఫ్ట్‌వేర్ ద్వారా రాష్ట్రంలోని 35 భరోసా కేంద్రాలను ఒకే వేదికపైకి తీసుకొచ్చారు. బాధితులకు అందించే కౌన్సెలింగ్, వైద్య, న్యాయ, పునరావాస సేవల వివరాలను నమోదు చేసి, కేసు ప్రారంభం నుంచి ముగింపు వరకు పర్యవేక్షించవచ్చు. కాగితపు రిజిస్టర్లకు బదులుగా రాష్ట్రస్థాయి డ్యాష్‌బోర్డులు, 23 రకాల నివేదికలు అందుబాటులో ఉంటాయి.

విడుదలైన ఖైదీల నిఘా..

జైళ్ల నుంచి విడుదలయ్యే ఖైదీల సమాచారాన్ని పోలీసులకు సకాలంలో చేరవేసేందుకు జైల్ రిలీజ్ మానిటరింగ్ సిస్టమ్ (జేఆర్ఎంఎస్)ను అందుబాటులోకి తెచ్చారు. ఎన్ఐసీకి చెందిన ఈ-ప్రిజన్స్ వ్యవస్థను సీసీటీఎన్ఎస్‌తో అనుసంధానించారు. ఖైదీల విడుదల వివరాలను సంబంధిత పోలీస్‌స్టేషన్లు, అధికారులకు ఎస్ఎంఎస్ ద్వారా తెలియజేయడంతోపాటు రాష్ట్రస్థాయి డ్యాష్‌బోర్డులు, కృత్రిమ మేధ ఆధారిత విశ్లేషణ, ఖైదీల వివరాల శోధనకు ఈ వ్యవస్థ ఉపయోగపడుతుంది. నేర నెట్‌వర్క్‌లను గుర్తించేందుకు, ముందస్తు నిఘాను బలోపేతం చేసేందుకు దోహదపడుతుంది.

15 సెకన్లలో ముఖ గుర్తింపు..

9.8 లక్షలకుపైగా ఫొటోలతో రూపొందించిన మొబైల్ ఫేస్ సెర్చ్ యాప్ ద్వారా సుమారు 15 సెకన్లలో ముఖాలను సరిపోల్చవచ్చు. అనుమానితులు, మృతులు, గుర్తుతెలియని మృతదేహాలు, తప్పిపోయిన వ్యక్తులను గుర్తించడంలో ఇది ఉపయోగపడుతుంది.

ప్రగతిపై ప్రధాని మోడి
సిఎస్ లతో వీడియో సమావేశం

అమరావతి, వివిధ ప్రగతి ప్రాజెక్టులను వేగవతంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడి వివిధ రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులను ఆదేశించారు. ఎర్రుపాలెం-అమరావతి-నంబూరు రైల్వే కనెక్టివిటీ, పిఎం ఏక్తా మాల్స్, బల్క్ డ్రగ్ పార్కుల అభివృద్ధి, పియం సేతు సహా ఐటిఐ ఇకోసిస్టమ్ వంటి ప్రగతి అంశాలపై బుధవారం ఆయన ఢిల్లీ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులతో వీడియో సమావేశం ద్వారా ఆయా ప్రాజెక్టుల ప్రగతిని సమీక్షించారు. వివిధ ప్రగతి ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేసే విధంగా రాష్ట్ర పభుత్వాలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ప్రధాని కోరారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కు సంబంధించి ఎర్రుపాలెం-అమరావతి-నంబరు రైల్వే లైనుకు సంబంధించిన ప్రగతని సమీక్షిస్తూ ఈరైల్వే ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను త్వర్వితగతిన పూర్తి చేసి రైల్వేకు అప్పగించాలని సిఎస్ సాయి ప్రసాద్ ను ఆదేశించారు. అదే విధంగా అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో ఏర్పాటు చేస్తున్న బల్క్ డ్రగ్ పార్కు ఏర్పాటు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సిఎస్ ను ఆదేశించారు. తదుపరి విశాఖపట్నంలో ఏర్పాటు చేస్తున్న పియం ఏక్తామాల్ నిర్మాణానికి సంబంధించిన ప్రగతిని ప్రధానమంత్రి నరేంద్ర మోడి సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్ మాట్లాడుతూ ఎర్రుపాలె-అమరావతి-నంబూరు రైల్వే ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి నవంబరు, డిశంబరు మాసాల్లో పూర్తి స్థాయిలో భూసేకరణ పూర్తి చేసి అప్పగించడం జరుగుతుందని ప్రధానికి వివరించారు.

అనంతరం నక్కపల్లిలో ఏర్పాటు చేస్తున్న బల్క్ డ్రగ్ పార్కు, విశాఖపట్నంలో ఏర్పాటు చేస్తున్న ఏక్తామాల్ కు సంబంధించిన ప్రగతిని ప్రధానికి వివరించారు.

ఈ వీడియో సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పి సిసోడియా,

ముఖ్య కార్యదర్శి జె.శ్యామల రావు, కార్యదర్శులు కోన శశిధర్, డా.ఎన్.యువరాజ్,ఎపిఐఐసి ఎండి దినేష్ కుమార్, సిఆర్డిఏ అదనపు కమీషనర్ భార్గవ్ తేజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకాష్ గౌడ్‌కి రెడ్ కార్పెట్ వేసి.. మా సుధీర్ రెడ్డినేమో అడ్డుకున్నారు

రేవంత్ రెడ్డి పిరికిపందలా వ్యవహరిస్తున్నారని..పబ్లిక్ హియరింగ్ ప్రైవేట్ హియరింగ్‌గా మారిందని ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్ అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ.. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు రెడ్ కార్పెట్ వేసి స్వాగతం పలికారు.. పబ్లిక్ హియరింగ్‌కు మా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని ఎందుకు అడ్డుకున్నారు.. మూసీ మా సుధీర్ రెడ్డి నియోజకవర్గం నుంచి పారుతుంది. ఎందుకు అనుమతించలేదని ప్రశ్నించారు.ఈ రోజు జరిగిన ప్రజాభిప్రాయ సేకరణ చట్ట విరుద్ధమని ఎమ్మెల్సీ దాసోజు తెలిపారు. 7300 కోట్ల రూపాయల ఆసియా అభివృద్ధి బ్యాంకు ఋణంతో మూసీకి టెండర్లు పిలిచారు.. ఎల్‌నినో పరిస్థితులు భయంకరంగా ఉంటే దాన్ని పటించుకోకుండా మూసీ ప్రక్షాళన పేరిట లూటీ చేస్తున్నారు. ప్రజలు కరువుతో అల్లాడుతున్నారు.

ఇల్లు కాలి ఒకరు ఏడుస్తుంటే.. ఇంకోడు చుట్ట కాల్చుకోవడానికి అగ్గి కోసం వెతికినట్టు ఉంది రేవంత్ తీరు అని ఎద్దేవా చేశారు. అన్నం పెట్టమంటే పెదవులకు లిప్‌స్టిక్ పూసినట్టు ఉంది.. ఇదే సౌదీలో అయితే రేవంత్ ఆయన మంత్రులను రాళ్లతో కొట్టి శిక్షించే వాళ్లన్నారు.

తక్షణం సాధారణ పరిస్థితులు నెలకొల్పాలి

చెట్ల తొలగింపు, డ్రైనేజీల శుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణ, తాగు నీటి సరఫరా, వీధి దీపాల పునరుద్ధరణ తదితర అంశాలపై పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులతో సమీక్షించారు.

852 పంచాయతీలపై తుపాను ప్రభావం:

మధ్యాహ్నం 2 గంటల వరకు అందిన నివేదికల మేరకు రాష్ట్రవ్యాప్తంగా 75 మండలాల పరిధిలోని 852 గ్రామ పంచాయతీలు తుపాను ప్రభావానికి గురైనట్లు అధికారులు వివరించారు. ప్రభావిత జిల్లాల్లో 539 లోతట్టు, తీర ప్రాంత, ముంపు ప్రమాద ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన సహాయక చర్యలను అంశాలవారీగా తెలుసుకుని అంశాల వారీగా దిశానిర్దేశం చేశారు. అర్నబ్ తుపాను ప్రభావంతో వీచిన పెనుగాలులకు గ్రామీణ రహదారులపై 776 చెట్లు నేలకొరగగా, యుద్ధ ప్రాతిపదికన తొలగింపు ప్రక్రియ చేపట్టి, ఇప్పటివరకు 721 చెట్లను తొలగించినట్లు అధికారులు వివరించారు. కాకినాడ జిల్లాలో రోడ్లపై కూలిన 33 చెట్లను తొలగించామని, తుపాను ప్రభావం తీవ్రంగా ఉన్న డా. బి ఆర్ అంబేద్కర్ కోనసీమలో కొంతమేరకు సహాయక చర్యలు ఆలస్యంగా జరుగుతున్నాయని తెలిపారు. మిగిలిన 55 చెట్లను కూడా బుధవారం సాయంత్రానికి తొలగించి గ్రామీణ ప్రాంతాల్లో రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

డ్రెయిన్లలో ప్రవాహాలకు అడ్డంకులు లేకుండా చూడాలి:

తుపాను కారణంగా నీటి ప్రవాహానికి అడ్డంకులు ఏర్పడిన 577 డ్రెయిన్లను గుర్తించగా, 528 డ్రెయిన్లలో అడ్డంకులను తొలగించినట్లు అధికారులు తెలిపారు. డ్రెయిన్లలో నీటి ప్రవాహానికి అడ్డంకులు ఏర్పడితే, భారీ వర్షాలతో ఏర్పడిన నీటి నిల్వల తొలగింపు కష్టసాధ్యం అవుతుందని, మిగిలిన 49 డ్రెయిన్లను కూడా తక్షణం శుభ్రం చేయాలని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. డ్రెయిన్లలో మురుగు నీరు నిల్వ ఉంటే ప్రజలు ఇబ్బందులుపడతారని, భారీ వర్షాలు మరికొన్ని రోజులు కొనసాగే అవకాశం ఉన్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల నుంచి నీరు తక్షణం బయటకు వెళ్లేలా డ్రెయినేజీ వ్యవస్థను పునరుద్ధరించాలని స్పష్టం చేశారు. డ్రెయిన్లలో ప్రవాహాలను అధికారులు నిరం తరం పర్యవేక్షించాలని పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ అధికారులకు తెలిపారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన తరువాత అంటు వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

వీధి దీపాల పునరుద్ధరణకు ప్రాధాన్యం:

తుపాను ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీల పరిధిలో 566 వీధి దీపాలు దెబ్బతినగా, ఇప్పటివరకు 147 పునరుద్ధరించినట్లు అధికారులు తెలిపారు.

జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల షెడ్యూల్ సవరణ



చేపట్టాల్సిన ఓట్ల లెక్కింపు ప్రక్రియను నవంబర్ 7వ తేదీన నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు.ఈ మార్పులకు గల కారణాలను అధికారులు స్పష్టంగా వెల్లడించనప్పటికీ, పరిపాలనా సౌలభ్యం కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మొత్తం మీద, ముందుగా ప్రకటించిన తేదీలతో పోలిస్తే పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు రెండూ రెండు రోజుల ఆలస్యంగా జరగనున్నాయి. ఈ మార్పులను అభ్యర్థులు, అధికారులు, ప్రజలు గమనించాలని ఎన్నికల సంఘం సూచించింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ఏర్పాట్లను కొత్త తేదీలకు అనుగుణంగా అధికారులు సవరించుకుంటున్నారు.

సర్ ప్రక్రియపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

న్యూ ఢిల్లీ, భీమోదయం: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఫామ్ 6, 8 దరఖాస్తులకు ఎలాంటి గడువు పెట్టొద్దని స్పష్టం చేసింది. వలస కార్మికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఓటరు జాబితాలో మార్పులు, చేర్పుల కోసం దరఖాస్తులను నిరంతరం స్వీకరించాలని కేంద్ర ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

ఈ సందర్భంగా 'ఫామ్ నింపలేదనే కారణంతో ఓట్ల తొలగింపు సరికాదు. అర్హులకు ఓటు హక్కు కల్పించాల్సిన బాధ్యత మీపైనే ఉంది. ఇప్పటికే ఓటు ఉన్నవారు ఫామ్-6 ఎందుకు నింపాలి. చిరునామా మార్చుకోవాల్సిన ఓటర్లకు ఫామ్-8తో అవకాశం కల్పించే అంశాన్ని పరిశీలించాలని' కేంద్ర ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు సూచించింది. ఈ కేసుకు సంబంధించి తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.

ఆర్నాబ్ తుఫానుతో రైతులకు తీవ్ర నష్టం

అమరావతి,ఆర్నాబ్ అత్యంత తీవ్ర తుఫాను కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ, ఉద్యాన పంటలకు భారీ నష్టం వాటిల్లే పరిస్థితులు ఏర్పడ్డాయని, కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం అందించాలని రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి, మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు బుధవారం లేఖ రాశారు. తుఫాను ప్రభావంతో రాష్ట్రంలోని 14 జిల్లాల్లో 2,24,489 హెక్టార్లలో పంటలు నీటమునగడం లేదా దెబ్బతినడంతో సుమారు 3.45 లక్షల మంది రైతులు ప్రభావితమైనట్లు ప్రాథమిక నివేదికల ద్వారా వెల్లడైందని తెలిపారు. పంటలు చేతికందే కీలక సమయంలో ప్రకృతి విపత్తు సంభవించడం రైతాంగానికి తీవ్ర ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు. అక్టోబర్ 28 తెల్లవారుజామున యానాంకు దక్షిణంగా ఆంధ్రప్రదేశ్--యానాం తీరాన్ని దాటిన ఆర్నాబ్ తుఫాను గంటకు 125 నుంచి 135 కిలోమీటర్ల వేగంతో గాలులు, గరిష్ఠంగా 150 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులకు కారణమైందని మంత్రి వివరించారు. తీరం దాటే సమయంలో తుఫాను దాదాపు స్థిరంగా కొనసాగడంతో కృష్ణా నుంచి శ్రీకాకుళం వరకు పలు తీరప్రాంత జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిశాయన్నారు. రాష్ట్రంలోని 688 మండలాలకు గాను 317 మండలాల్లో 10 మిల్లీమీటర్లకు పైగా వర్షపాతం నమోదైందని, శ్రీకాకుళం నుంచి బాపట్ల వరకు విస్తరించిన 16 జిల్లాల్లోని 325 మండలాల్లో 315 మండలాలు ఈ పరిధిలో ఉన్నాయని తెలిపారు. విశాఖపట్నం జిల్లాలో సగటున 236.7 మి.మీ., విజయనగరంలో 212.1 మి.మీ., అనకాపల్లిలో 209.2 మి.మీ. వర్షపాతం నమోదు కాగా, విశాఖ జిల్లా గోపాలపట్నంలో అత్యధికంగా 323.2 మి.మీ. వర్షం కురిసిందని పేర్కొన్నారు. గోదావరి, కృష్ణా డెల్టా ప్రాంతాల్లోనూ భారీ వర్షాల కారణంగా పంటలు నీటమునిగాయని వివరించారు.

వరి పంటకే అత్యధిక ప్రభావం.. డెల్టా రైతులకు తీవ్ర నష్టం:

ప్రాథమిక అంచనాల ప్రకారం 154 మండలాల్లో 2,11,726 హెక్టార్ల వ్యవసాయ పంటలు నీటమునగడం లేదా దెబ్బతినగా, ఇందులో వరి విస్తీర్ణమే 2,09,460 హెక్టార్లు ఉందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. వ్యవసాయ పంటలకు సంబంధించి 3,18,704 మంది రైతులు, ఉద్యాన పంటలకు సంబంధించి మరో 25,914 మంది ప్రభావితమయ్యారని పేర్కొన్నారు. పశ్చిమ గోదావరి జిల్లాలో 76,176 హెక్టార్లు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమలో 44,232, కాకినాడలో 42,222, తూర్పుగోదావరిలో 29,866, కృష్ణాలో 22,339, హెక్టార్లలో పంటలు నీటమునగడం లేదా దెబ్బతిన్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా పశ్చిమ గోదావరి జిల్లాలో సుమారు 82 శాతం, కోనసీమలో 75 శాతం, కాకినాడలో 48 శాతం వరి విస్తీర్ణం నీటమునిగినట్లు నివేదికలు సూచిస్తున్నాయని తెలిపారు. ఖరీఫ్ సీజన్‌లో వరి గింజ దశ నుంచి కోత దశకు చేరుకున్న తరుణంలో తుఫాను సంభవించడంతో పంటలు నేలకొరగడం, ధాన్యం మొలకెత్తడం, రంగు మారడం వంటి సమస్యలు తలెత్తే ప్రమాదముందన్నారు. ఇప్పటికే కోసిన ధాన్యానికి సైతం నష్టం వాటిల్లే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు.

లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు

ఎస్సై జయబాబు



ఏలూరు జిల్లా అక్టోబర్ 28
ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం లోని టీ నర్సాపురం మండలంలో ఆర్నబ్ తుఫాన్ నేపథ్యంలో మండలంలో లోతట్టు, తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలోని ప్రజలను టీ నర్సాపురం జిల్లా పరిషత్ హై స్కూల్ నందు సేఫ్ జోన్ కి తీసుకువచ్చే వారి యొక్క ఆలనా పాలన చూసుకోవడం వారికి షెల్టర్ ఏర్పాటు చేసి భోజనాలు వంటివి ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమం గ్రామపంచాయతీ వారు మరియు పరివేక్షణలో టీ నర్సాపురం ఎస్సై జయ బాబు ప్రతిక్షణం మండలంలోని వాగు ప్రాంతంలోని ప్రజలకు తుఫాన్ హెచ్చరికలు జారీ చేస్తూ పర్యవేక్షణ చేస్తూ లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందస్తు చర్యల్లో భాగంగా సురక్షిత ప్రాంతాలకు తరలించడం వారి యొక్క పరిస్థితులను తరసు పరిశీలించడం వారితో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని వారికి సహాయం చేయడం వంటి చర్యలు తీసుకుంటున్నారు..

తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో జిల్లా ఎస్పీ పర్యటన

- తుఫాను పరిస్థితులపై క్షేత్రస్థాయిలో సమీక్ష..
-పోలీసు అధికారులు, సిబ్బందికి కీలక సూచనలు



రాజమండ్రి,అక్టోబర్ 28
తుఫాను నేపథ్యంలో ప్రజల భద్రతను పర్యవేక్షించేందుకు తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ రాజానగరం, కొవ్వూరు, నిడదవోలు, చాగల్లు తదితర ప్రాంతాల్లో పర్యటించి, క్షేత్రస్థాయిలో పరిస్థితులను సమీక్షించారు. విధుల్లో ఉన్న పోలీసు అధికారులు, సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు.తుఫాను ప్రభావంతో చెట్లు కూలిపడటం, రహదారులకు అంతరాయం కలగడం, ఇతర అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు పోలీసులు తక్షణమే స్పందించాలని ఆదేశించారు. రెవెన్యూ, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలతో సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలు చేపట్టాలని, ప్రజల ప్రాణాలకు ఎలాంటి ప్రమాదం వాటిల్లకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.
ప్రజలు అత్యవసర పరిస్థితులు మినహా బయటకు రావద్దని, పాలు, పండ్లు, కూరగాయలు, బియ్యం, పప్పులు తదితర నిత్యావసర సరుకులను ముందుగానే సమకూర్చుకుని సిద్ధంగా ఉంచుకోవాలని ఎస్పీ సూచించారు. రాత్రి 8 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు ప్రజలు రోడ్లపై తిరగవద్దని, వ్యాపారులు తమ దుకాణాలను రాత్రి 8 గంటలలోపు మూసివేయాలని కోరారు.

దుర్గంధంతో డంపింగ్ యార్డ్ ని తలపిస్తున్న టీ నర్సాపురం బస్టాండ్....?



ఏలూరు జిల్లా అక్టోబర్ 28ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం టీ నర్సాపురం మండలం టీ నర్సాపురంలో గల ప్రధాన బస్ స్టాండ్ దుర్గంధంతో డంపింగ్ యార్డ్ ను తలపిస్తున్న బస్టాండ్.....? వివరాల్లోకి వెళితే గత కొన్ని ఏళ్లు క్రితం ఎంతో ప్రతిష్టాత్మకంగా టీ నర్సాపురం మండలంలో బస్ స్టాండ్ నిర్మాణం చేపట్టడం జరిగింది రాను రాను కాలంలో బస్టాండ్ చుట్టుపక్కల ఉన్న ఖాళీ స్థలంలో షాపులు ఏర్పాటు చేసి ఆదాయం వనరులుగా మార్చిన వైనం..! అసలు ఆ ప్రాంతాన్ని పట్టించుకోవడం లేదు కనీసం అక్కడ బస్సు ప్రయాణికులకు సరైన వసతులు కానీ టాయిలెట్స్ కానీ లేకపోవడం. .....? స్త్రీలుకు చిన్నపిల్లలకు వృద్ధులకు....కనీసం టాయిలెట్స్. లేని దుస్థితి.....? పరిశుభ్రత లేని బస్టాండ్.... పట్టించుకోని సంబంధిత అధికార యంత్రాంగం...? పూర్తి స్థాయిలో శిథిల వ్యవస్థకు వెళ్లే విధంగా బస్టాండ్ మారడం జరిగింది ఆ బస్టాండులో అనేక అసాంఘిక కార్యకలాపాలు చెత్త పాడవేయడానికి డంపింగ్ స్థలంగా మారింది ఆ చుట్టుపక్కల ఉన్న షాపులను క్లోజ్ చేసి బస్టాండులో బస్సులు తిరిగి వెళ్లే విధంగా ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా , శుభ్రతతో బస్టాండ్ అందించాలని ప్రజలు కోరుతున్నారు..,.

ప్రజా సేవే ప్రధమ కర్తవ్యంగా.. గ్రామాల అభివృద్ధికి పాటుపడాలి

గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలి

మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

మంత్రి డా.స్వామిని మర్యాదపూర్వకంగా కలిసిన ఏకగ్రీవంగా ఎన్నికైన కొండపి నియోజకవర్గ ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులు



ప్రకాశం / తూర్పు నాయుడుపాలెం, అక్టోబర్ 28 : ప్రజాసేవే ప్రధమ కర్తవ్యంగా.. గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన కొండపి నియోజకవర్గం పరిధిలోని పొన్నలూరు, మర్రిపూడి, కొండపి మండలాలకు చెందిన ఎంపీటీసీ సభ్యులు మరియు మర్రిపూడి మండల జడ్పిటిసి సభ్యుడు బుధవారం టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెం క్యాంపు కార్యాలయంలో మంత్రి డా.స్వామిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన సభ్యులకు మంత్రి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాలతో సత్కరించారు. అనంతరం మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ...ప్రజల మద్దతుతో స్థానిక స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా ప్రతినిధులుగా ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం శుభ పరిణామన్నారు. ఎన్నికైన ప్రజా ప్రతినిధులు ప్రజా సేవే ప్రధమ కర్తవ్యంగా.. గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. అధికారును సమన్వయం చేసుకుంటూ గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కష్టపడి పని చేసి కూటమి అభ్యర్థులను గెలుపుకు కృషి చేయాలని మంత్రి అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి సారధ్యంలోని కూటమి ప్రభుత్వం నిరంతరం రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి పాటుపడుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం పట్ల ప్రజలంతా సంతృప్తిగా ఉన్నారని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.



ఇజ్రాయెల్ ఎన్నికల ఎగ్జిట్ పోల్స్..

తగ్గనున్న నెతన్యహూ మెజారిటీ !



జెరుసలాం: ఇజ్రాయెల్‌లో సార్వత్రిక ఎన్నికలు ముగిశాయి. ప్రస్తుతం కౌంటింగ్ జరుగుతోంది. అయితే ఎగ్జిట్ పోల్స్ ప్రకారం(×ంత్ఘీవశ్రీఅ జుఞఱ్ ్రాశీశ్రీశ్రీం) ఏ పార్టీకి మెజారిటీ రావడంలేదు. ప్రధాని బెంజిమన్ నెతన్యహూకు చెందిన లికుడ్ పార్టీ కానీ, మాజీ మిలిటరీ చీఫ్ గాఢి ఐసెన్‌కోట్‌కు చెందిన యాసర్ పార్టీ కానీ సంపూర్ణ మెజారిటీ సాధించడం లేదు. అయితే బెంజిమన్ నెతన్యహూ పార్టీకి మెజారిటీ తగ్గే అవకాశాలు ఉన్నట్లు ఎగ్జిట్ పోల్స్ అంచనా వేస్తున్నాయి. కానీ ఆయన కూటమి పార్టీలు మాత్రం రాణించే అవకాశాలు ఉన్నట్లు భావిస్తున్నారు. ఇజ్రాయెల్ పార్లమెంట్‌లో 120 సీట్లు ఉన్నాయి. అయితే తాజా ఎన్నికల్లో రికార్డు స్థాయిలో ఓటింగ్ జరిగింది.సెంట్రల్ ఎలక్షన్ కమిటీ ప్రకారం 77.7 శాతం పోలింగ్ ఝురిగింది. 1999 తర్వాత ఇదే అత్యధిక స్థాయి ఓటింగ్. తుది ఫలితాలను ప్రకటించిన తర్వాత అత్యధిక సీట్లు సాధించిన పార్టీని ప్రభుత్వ ఏర్పాటుకు ఇజ్రాయెల్ ప్రెసిడెంట్ ఆహ్వానిస్తారు. కానీ ఈ ప్రక్రియకు కొన్ని వారాలు పట్టే అవకాశం ఉన్నది. ఎగ్జిట్ పోల్స్‌లో ప్రతిపక్ష యాషర్ పార్టీకి కాస్త అనుకూలంగా ఫలితాలను ఇవ్వడంతో.. టెల్ అవివ్‌లోని ఆ పార్టీ కార్యాలయం వద్ద భారీగా సంబరాలను నిర్వహించారు. బీబీ గో హోమ్ అన్నారు. యాషర్ పార్టీ కూటమికి అత్యధిక స్థానాలు దక్కే అవకాశాలు ఉన్నట్లు కెన్నసెట్ పేర్కొన్నది. యాషర్ కూటమికి 52 నుంచి 53 స్థానాలు , ఇక నెతన్యహ కూటమికి 50 సీట్లు వచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

57 సీట్లతో లీడింగ్‌లో నెతన్యహూ కూటమి

దాదాపు 42 శాతం బ్యాలెట్ బాక్సులను లెక్కించారు. సెంట్రల్ ఎలక్షన్ కమిటీ పాక్షిక రిపోర్టు ప్రకారం నెతన్యహూ అనుకూల కూటమి 57 సీట్లలో లీడింగ్‌లో ఉన్నది. ఇక ప్రతిపక్ష యాషర్ కూటమి 47 స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే మిగితా 16 సీట్లు అరబ్ కూటమి పార్టీల ఆధీనంలో ఉన్నాయి. అయితే ఆ పార్టీలు నెతన్యహూకు ఓకే చెప్పే అవకాశాలు ఉన్నాయి. సైనికుల ఓట్లను చివరలో లెక్కిస్తారు.

'అర్నబ్' ఎఫెక్ట్.. ఏపీలో మరో ఏడు రోజులు కుండపోత వర్షాలు..!

అర్నబ్ తుపాను ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. మరో ఏడు రోజులపాటు కూడా భారీ వర్షాలు కొనసాగుతాయని భారత వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యంగా కోస్తాంధ్ర జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. వాతావరణ కేంద్రం తాజా నివేదిక ప్రకారం.. కోస్తాంధ్ర, యానాంలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.ఈ ఏడు రోజుల్లో కొన్నిచోట్ల అత్యంత భారీ వర్షపాతం నమోదయ్యే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరించారు. తీరం వెంబడి గంటకు 110 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రత్యేకించి తీర ప్రాంతాల వారు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని సూచించారు. ఇప్పటికే ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలవల్ల ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడానికి జంకుతున్నారు.
మరోవైపు సీఎం చంద్రబాబు తుపాను పరిస్థితిని ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షిస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా యంత్రాంగం పూర్తి అప్రమత్తతతో ఉందని, సహాయక చర్యలకు సిద్ధంగా ఉన్నామని అధికారులు తెలిపారు. మరోవైపు రాయలసీమలో రాబోయే నాలుగు రోజులపాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం పేర్కొన్నది.

రెండోరోజు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధరదేవి రోడ్ షో కు భారీ స్పందన



శ్రీ సత్య సాయి జిల్లా అక్టోబర్ 28
హిందూపురం మునిసిపల్ ఎన్నికల్లో భాగంగా బుదవారం రెండోరోజు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధరదేవి నిర్వహిస్తున్న రోడ్ షో కు భారీ స్పందన లభిస్తోంది.హోండా షోరూం దగ్గర పైనాపిల్ ఫ్రూట్స్ తో చేసిన గజమాలతో స్వాగతం పలికారు.అనంతరం వార్డులలో రోడ్ షోలో ఆమె పాల్గొని వార్డు ప్రజలకు అభివాదం తెలిపారు.హిందూపురం పట్టణంలోని ఒకటి , రెండు, మూడు,నాలుగు,ఐదు, ఆరు, ఏడు ,ఎనిమిది వార్డులో కొల్లకుంట, త్యాగరాజు నగర్, చౌడేశ్వరి కాలని ,ఆర్టీసీ కాలనీ,త్యాగరాజు, నగర్ శాంతినగర్ ప్రాంతాల్లో నిర్వహించిన రోడ్ షోకు భారీ స్పందన లభించింది. శేఖర్, నాగభూషణ్ ,సుశీలఅశోక్, ఆర్టీసీ కాలనీ 5 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కే. ప్రసాద్ (బాబు రెడ్డి) ఆరవ వార్డ్ షేక్ పజిల్ రెహమాన్ భాష, ఎనిమిదో వార్డ్ వెంకటరమణలకు మద్దతుగా వసుంధర మాట్లాడుతూ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ చేస్తున్న అభివృద్ధిని చూసి కౌన్సిలర్ అభ్యర్థులకు , చైర్మన్ అభ్యర్థి పిఎస్ మంజునాథ్ సైకిల్ గుర్తుకే ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని వార్డ్ ప్రజలను కోరారు.టిడిపి కౌన్సిలర్లు అభ్యర్థులు, భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి పార్టీ లోకి చేరినటువంటి సామాజిక సేవ నాయకుడు

బోయ సామాజిక వర్గానికి చెందినటువంటి చియ్యేడు గోపాల్



అనంతపురం అక్టోబర్ 28 అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గంలో పుట్టినటువంటి చియ్యుడు గ్రామంలో బోయ సామాజిక వర్గానికి చెందినటువంటి యువజన నాయకుడు చి ఏడు గోపాల్ 300 మందితో అనంతపురంలో బిజెపి ఆఫీసుకు వచ్చి బిజెపిలో చేరడం జరిగినది అనంతపురం మేయర్ అభ్యర్థిగా నిలబడుతున్నటువంటి రాజేష్ బాబు కండువా కప్పి ఆహ్వానించడం జరిగింది. కార్యక్రమానికి బిజెపి స్టేట్ లీడర్లు కూడా పాల్గొన్నారు గోపాల్ వెంట చియ్యేడు గ్రామములో ఉన్నటువంటి స్నేహితులు బంధువులు కార్యకర్తలు అందరూ కూడా వచ్చి ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినారు అని చెప్పుకోవచ్చు గోపాల్ మాట్లాడుతూ బీజేపీలో చేరడానికి ప్రథమ ఉద్దేశ్యం ఏమంటే మోడీ నాయకత్వంలో దేశము ప్రగతి అభివృద్ధి పథకమును నడుస్తున్నది కాబట్టే బిజెపి పార్టీ ప్రజలకు సేవలు అందించవచ్చని ఉద్దేశ్యంతోనే ఈ పార్టీలో చేరడం జరిగిందని ఈ కార్యక్రమానికి వేలాది మంది ప్రజలు పాల్గొన్నారు

ఏఐ నన్ను భయపెడుతోంది..

సోషల్ మీడియాపై కృతి సనన్ ఆందోళన!

సమాజంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వినియోగం విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రముఖ బాలీవుడ్ నటి కృతి సనన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఒక మీడియా సమ్మిట్‌లో ఆమె మాట్లాడుతూ, టెక్నాలజీ వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ, దాన్ని నియంత్రించే చట్టాలు మాత్రం ఆ స్థాయిలో లేవని అన్నారు. అసలు ఫోటో ఏది, ఏఐ సృష్టించిన ఫోటో ఏది అని గుర్తించడం చాలా కష్టంగా మారిందని ఆమె తెలిపారు.

సోషల్ మీడియా వేదికలపై ఏఐ ద్వారా వచ్చే తప్పుడు చిత్రాలను తొలగించడం చాలా సవాలుగా మారిందని కృతి సనన్ చెప్పారు. ఉదాహరణకు ఇన్‌స్టాగ్రామ్ లో తన పోలికలతో ఎవరో ఒకరు ఏఐ ఇమేజ్ పోస్ట్ చేస్తే, దాన్ని రిపోర్ట్ చేయడానికి ప్రత్యేకంగా 'ఇది నా ఏఐ-జనరేటెడ్ ఇమేజ్, కాబట్టి దీన్ని తొలగించాలి' అనే ఆప్షన్ కూడా ప్రస్తుతం అందుబాటులో లేదని ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. టెక్నాలజీ ఎంత వేగంగా మారుతున్నా, దానికి తగినట్లుగా సోషల్ మీడియా నిబంధనలు ఇంకా మారలేదని ఆమె అభిప్రాయపడ్డారు.

ఏఐ టెక్నాలజీ తనను తీవ్రంగా భయపెడుతోందని కృతి సనన్ అన్నారు. ఇది కేవలం ఒక టూల్ మాత్రమేనని, కానీ టూల్ ఎంత పదునుగా ఉంటే అది అంత ప్రమాదకరమని హెచ్చరించారు. కొత్త ఆవిష్కరణలకు తాను పూర్తిగా అనుకూలమే అయినప్పటికీ, వ్యక్తిగత హక్కుల విషయంలో ఏఐ తెచ్చిపెడుతున్న మార్పులు చాలా భయానకంగా ఉన్నాయని, తక్షణమే కఠినమైన చట్టాలు రావాల్సిన అవసరం ఉందని ఆమె స్పష్టం చేశారు.



సినిమా న్యూస్

విశ్వంభర.. వచ్చేది అప్పుడేనా

మెగాస్టార్ చిరంజీవి హీరోగా, వశిష్ఠ దర్శకత్వంలో వస్తోన్న భారీ ఫాంటసీ యాక్షన్ అడ్వెంచర్ చిత్రం విశ్వంభరఈ చిత్రంలో త్రిష కథానాయికగా నటిస్తుండగా, యూవీ క్రియేషన్స్ పతాకంపై విక్రమ్, వంశీ, ప్రమోద్ లు అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. కీరవాణి సంగీతం అందిస్తున్న ఈ చిత్రంపై గత కొన్ని సంవత్సరాలుగా మెగా అభిమానులు భారీ ఆశలు పెట్టుకున్నారు.



మెగాస్టార్ నుంచి వస్తున్న సోషియో-ఫాంటసీ సినిమా కావడంతో విశ్వంభర విడుదల ఎప్పుడెప్పుడా అని అభిమానులు కళ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తున్నారు. ఎన్నో వాయిదాలు.. ఎన్నో రిలీజ్ డేట్లు వస్తూనే ఉన్నాయి. ఇక ఈ సినిమా రిలీజ్ డేట్ విషయంలో గత కొంతకాలంగా క్రిస్మస్ లేదా సంక్రాంతి మధ్య తీవ్ర ఊగిసలాట కొనసాగుతోన్న విషయం తెల్సిందే. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం, ఈ సినిమాను సంక్రాంతి బరిలోనే దింపాలని మేకర్స్ ఫిక్స్ అయినట్లు టాలీవుడ్ వర్గాల్లో గట్టిగా వినిపిస్తోంది. టాలీవుడ్ వార్తలు

ముఖ్యంగా ప్రముఖ ఓటీటీ దిగ్గజం అమెజాన్ ప్రైమ్ ఈ సినిమా డిజిటల్ రైట్స్‌ను భారీ ధరకు లాక్ చేయడంతో, థియేట్రికల్ రిలీజ్ విషయంలోనూ కొన్ని నిబంధనలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో జనవరి 13నే కచ్చితంగా సినిమాను విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారట.డిస్ట్రిబ్యూటర్స్ కూడా ప్రెషర్ పెట్టడంతో సంక్రాంతి బరిలోనే విశ్వంభర ఉంటుందని టాక్ నడుస్తోంది. ఇంకోపక్క డిసెంబర్ 4న కూడా విశ్వంభర వస్తుందనే ప్రచారం నడిచినప్పటికీ, ఫ్యామిలీ ఆడియన్స్‌ను టార్గెట్ చేస్తూ సంక్రాంతి పండుగ కానుకగా జనవరి 13న బాక్సాఫీస్ ముందుకు తీసుకురావడమే పక్కా అని ఇండస్ట్రీ టాక్. మరి ఈ సినిమాతో చిరు ఎలాంటి రికార్డులు సృష్టిస్తారో చూడాలి.

50 ఏళ్ల మహిళగా వామికా గబ్బి.. గుర్తుపట్టలేనంతగా మేకోవర్!

వైవిధ్యమైన పాత్రలకు ఇప్పుడు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచింది వామికా గబ్బి. తెలుగులో 'భలే మంచిరోజు, నన్ను వదిలి నీవు పోలేవులే' చిత్రాలలో నటించిన వామికా గబ్బి ప్రస్తుతం అడివి శేష్ 'జి 2'లో నటిస్తోంది. ఈ యేడాది ఆమెకు బాగా కలిసి వచ్చిందనే చెప్పాలి. వామికా నటించిన నాలుగు సినిమాలు ఈ సంవత్సరం ఇంతవరకూ విడుదలయ్యాయి. ఏప్రిల్‌లో వచ్చిన 'భూత్ బంగ్లా' చక్కని విజయం సాధించగా, 'పతి పత్నీ అవుర్ వో దో' సినిమా యావరేజ్ గా ఆడింది. ఇక వామిక నటించిన తమిళ చిత్రం 'డీసీ' ఘన విజయం సొంతం చేసుకుంది. ఈ సినిమాతో దర్శకుడు లోకేశ్ కనగరాజు హీరోగా పరిచయం అయ్యాడు.సినిమా వార్తలు వామిక నటించిన తాజా హిందీ చిత్రం 'ప్రహార్' సైతం విమర్శకుల ప్రశంసలు అందుకుంది. 33 సంవత్సరాల వామికా గబ్బి ఈ సినిమాలో యాభై యేళ్ళ మహిళగా నటించడం విశేషం. అందుకోసం ఆమెకు పోస్తటిక్ మేకప్ చేశారు. దీనికి సంబంధించిన వీడియోను వామికా సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. జ్యోతి అనే ఈ పాత్రద్వారా తనకు ఎన్నో కొత్త విషయాలు బోధపడ్డాయని, పట్టలేకపోయానని వామికా గబ్బి తెలిపింది.



'ఆదర్శ కుటుంబం' టికెట్ బుకింగ్స్ ప్రారంభం..

విక్టరీ వెంకటేశ్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కలయికలో తెరకెక్కిన 'ఆదర్శ కుటుంబం' సినిమా విడుదలకు సిద్ధమైంది. ఈ శుక్రవారం ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్రంపై అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. కుటుంబ భావోద్వేగాలతో పాటు యాక్షన్, ఉత్కంఠభరిత అంశాలను మేళవించి ఈ సినిమాను రూపొందించారు. శ్రీనిధి శెట్టి కథానాయికగా నటిస్తోంది. విడుదలకు సమయం దగ్గరపడటంతో చిత్ర బృందం ప్రచార కార్యక్రమాలను వేగవంతం చేసింది. 'ఆదర్శ కుటుంబం' సినిమా టికెట్ బుకింగ్స్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం కొన్ని థియేటర్లలో పరిమిత ప్రదర్శనలకు మాత్రమే టికెట్లు అందుబాటులోకి వచ్చాయి. బుక్‌మైషో, డిస్ట్రిక్ట్ వంటి టికెట్ బుకింగ్ వేదికల ద్వారా ప్రేక్షకులు తమ టికెట్లను ముందుగానే బుక్ చేసుకోవచ్చు. రానున్న గంటల్లో మరిన్ని థియేటర్లు, షోలకు సంబంధించిన టికెట్లు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.



విడుదలకు ముందు అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభం కావడంతో అభిమానులు టికెట్ల కోసం ఆసక్తి చూపిస్తున్నారు.

'రామాయణ' ఇంగ్లిష్ వెర్షన్‌లో 25 నిమిషాలు కట్..

భారతీయ ఇతిహాసం ఆధారంగా తెరకెక్కుతున్న భారీ చిత్రం 'రామాయణ: రైజ్ ఆఫ్ ఎ లెజెండ్' మరోసారి వార్తల్లో నిలిచింది. ఈ సినిమా ప్రపంచ ప్రీమియర్ అమెరికాలోని లాస్ ఏంజెలెస్‌లో ఘనంగా జరిగింది. అకాడమీ మ్యూజియం ఆఫ్ మోషన్ పిక్చర్స్‌లోని డేవిడ్ గెఫెన్ థియేటర్‌లో నిర్వహించిన ప్రత్యేక ప్రదర్శనకు భారీ సంఖ్యలో ప్రేక్షకులు హాజరయ్యారు. చిత్ర ప్రధాన బృందం కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంది. అయితే, ప్రదర్శించిన ఇంగ్లిష్ వెర్షన్ నిడివిపై ఇప్పుడు ఆసక్తికర చర్చ జరుగుతోంది. లాస్ ఏంజెల్స్‌లో ప్రదర్శించిన ఈ సినిమా ఇంగ్లిష్‌లోకి అనువదించిన త్రీడీ వెర్షన్ అని సమాచారం. ఈ వెర్షన్‌ను చూసిన పలువురు ప్రేక్షకులు, అసలు హిందీ వెర్షన్‌తో పోలిస్తే నిడివి తక్కువగా ఉందని పేర్కొన్నట్లు తెలుస్తోంది. హిందీ వెర్షన్ మూడు గంటలకు పైగా ఉంటుండగా, ఇంగ్లిష్ వెర్షన్‌లో సుమారు 25 నిమిషాల నిడివి తగ్గినట్లు ప్రచారం జరుగుతోంది.అయితే, ఈ మార్పునకు అసలు కారణం ఏమిటన్నది ఇంకా స్పష్టంగా తెలియలేదు.



పవర్‌పేట పడమటవీధి జానకి



'మిరాయ్' 'కొరియన్ కనకరాజు' చిత్రాల ద్వారా యువతరంలో మంచి ఫాలోయింగ్‌ను సంపాదించుకుంది ఒరిస్సా సొగసరి రితికా నాయక్. ఆమె సందీప్‌కిషన్‌తో కలిసి నటిస్తున్న తాజా చిత్రం 'పవర్‌పేట'. కృష్ణ చైతన్య దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి విజయ్ చిల్లా, శశి దేవిరెడ్డి నిర్మాతలు. మంగళవారం రితికా నాయక్ పుట్టిన రోజు సందర్భంగా పడమటవీధి జానకిగా ఆమె పాత్రను పరిచయం చేస్తూ ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. ఇందులో ఈ భామ సంప్రదాయ వస్త్రధారణలో చూడముచ్చటగా కనిపిస్తున్నది. రాజకీయ నేపథ్యంలో ఆధిపత్య పోరు, ప్రేమ, గౌరవం ప్రధానాంశాలుగా చిత్రాన్ని రూపొందిస్తున్నామని, కథాగమనంలో పడమటవీధి జానకి పాత్రకు చాలా ప్రాముఖ్యత ఉంటుందని మేకర్స్ తెలిపారు. ఇప్పటికే అరవైశాతం చిత్రీకరణ పూర్తయిందని దర్శకుడు తెలిపారు. ఈ చిత్రానికి సంగీతం: మణిశర్మ, రచన-దర్శకత్వం: కృష్ణచైతన్య.

PRINTED , PUBLISHED & " and OWNER By, "S.S.RAO," And PRINTED at JS PRINTRS D.NO.2/720-7/1, -URBAN COLONY,TOWN &MANDAL ATMAKUR,NANDYAL
Andhra Pradesh, pin: 518422, And Published At DOOR NO: 5-642,ABBIREDDY COLONY, KAMANAGURUVU VILLAGE,AMALAPURAM MANDAL, DR.B.R.AMBEDKAR KONASEEMA DISTRICT, ANDHRA PRADESH - 533201.,"Email ID," sdudayam@gmail.com" Editor & Pro S.S.RAOR.N.I. NO : APTEL/26/A4267 MOBILE NUMBER: 9440869757, 9160541579

ఉద్దానం పరిరక్షణే లక్ష్యం.. ప్రజాసేవే ధ్యేయం

- ప్రజా సమస్యలు తీర్చేందుకు ప్రజల్లోకి జర్నలిస్ట్.
- మెట్టూరు ఎంపీటీసీ అభ్యర్థిగా వైసీపీ నుంచి దాసరి జగన్ పోటీ.-ఉద్దానం ప్రాంత ప్రయోజనాలు, రైతుల సమస్యలపై పోరాడతా

వజ్రపుకొత్తూరు,అక్టోబర్ 28 (సత్యదీపిక ఉదయం బ్యూరో):

ఉద్దానం ప్రాంత పరిరక్షణ, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మెట్టూరు పంచాయతీ ఎంపీటీసీ అభ్యర్థిగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున దాసరి జగన్ పోటీ చేస్తున్నారు. వజ్రపుకొత్తూరు మండల పరిధిలోని ఉద్దానం ప్రాంత ప్రయోజనాలను కాపాడటం, రైతుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలనే సంకల్పంతో ఆయన ఎన్నికల బరిలో నిలిచారు.కీర్తిశేషులు దాసరి బాలకృష్ణ, డిల్లమ్మ దంపతుల కుమారుడైన దాసరి జగన్ జర్నలిస్టుగా ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చారు. ప్రస్తుతం ప్రజాప్రతినిధిగా ప్రజలకు మరింత చేరువగా సేవలందించాలనే ఉద్దేశంతో రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారం కోసం కృషి చేయడమే తన లక్ష్యమని ఆయన పేర్కొంటున్నారు.ఉద్దానం ప్రాంతం వ్యవసాయం, కొబ్బరి తోటలపై ఆధారపడిన అనేక కుటుంబాలకు జీవనాధారంగా ఉందని, ఈ ప్రాంత ప్రయోజనాలను కాపాడుకోవడం అందరి బాధ్యత అని అభ్యర్థి తరఫున ప్రచారం నిర్వహిస్తున్నారు. రైతుల సమస్యలు, స్థానిక ప్రజల అవసరాలు, ప్రాంత అభివృద్ధికి సంబంధించిన అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు.జర్నలిస్టుగా ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చిన అనుభవంతో, ప్రజల తరఫున నిలబడి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనే ఉద్దేశంతో దాసరి జగన్ ముందుకు సాగుతున్నారు. మెట్టూరు పంచాయతీ ప్రజల మద్దతుతో ఎంపీటీసీగా ఎన్నికైతే ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రాంత అభివృద్ధి, రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తానని ఆయన తరఫున ప్రచారం కొనసాగుతోంది.



ఈ నేపథ్యంలో రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి దాసరి జగన్‌కు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఓటర్లను కోరుతున్నారు.

జోరువానలోనూ జోరుగా వైసీపీ ప్రచారం

- సూదికొండ 22వ వార్డులో ఇంటింటికీ కరపత్రాల పంపిణీ- కౌన్సిలర్ అభ్యర్థి వజ్రల సౌజన్య క్రిష్ణ, చైర్మన్ అభ్యర్థి తాలసు పద్మను గెలిపించాలని విజ్ఞప్తి

పలాస, అక్టోబర్28 (సత్యదీపిక ఉదయం బ్యూరో శంకర్):

పలాస--కాశీబుగ్గ మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా 22వ వార్డు సూదికొండలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు జోరువానను సైతం లెక్కచేయకుండా ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వర్షం కురుస్తున్నప్పటికీ వెనుకడుగు వేయకుండా వార్డులోని ప్రతి



ఇంటికి వెళ్లి ఓటర్లను కలుసుకుంటూ కరపత్రాలను పంపిణీ చేశారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా 22వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా ఫ్యాన్ గుర్తుపై పోటీ చేస్తున్న వజ్రల సౌజన్య క్రిష్ణను, పలాస--కాశీబుగ్గ మున్సిపాలిటీ చైర్మన్ అభ్యర్థిగా బరిలో ఉన్న తాలసు పద్మను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. వార్డు అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించడం వంటి అంశాలను ప్రస్తావిస్తూ ఓటర్ల మద్దతు కోరారు.ఇంటింటి ప్రచారం ద్వారా ప్రజలతో నేరుగా మమేకమవుతూ పార్టీ అభ్యర్థులకు మద్దతు కూడగట్టే ప్రయత్నం చేశారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా నాయకులు, కార్యకర్తలు ప్రచారంలో పాల్గొనడం విశేషంగా నిలిచింది. ప్రతి ఓటరు ఫ్యాన్ గుర్తును గుర్తుంచుకుని కౌన్సిలర్ అభ్యర్థి వజ్రల సౌజన్య క్రిష్ణకు, చైర్మన్ అభ్యర్థి తాలసు పద్మకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పలాస--కాశీబుగ్గ మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షుడు గోపి శిష్టుతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రచారాన్ని నిర్వహించారు.

దుబాయ్‌లో మృతిచెందిన నిర్మల్ జిల్లా వాసి మృతదేహం స్వస్థలానికి చేరిక

ఖానాపూర్, అక్టోబర్ 28, సత్య దీపిక ఉదయం

పెంబి మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన పాముల రవి మూడేళ్లుగా దుబాయ్ లోని టైగర్ కంపెనీలో పనిచేస్తున్నారు. గత వారం బిల్డింగ్ పై నుండి పడి మృతి చెందారు.కుటుంబ సభ్యుల విజ్ఞప్తితో జీడబ్ల్యూఏసీ సంస్థ స్పందించింది. జీడబ్ల్యూఏసీ వ్యవస్థాపకులు కృష్ణ దోనికేని ఆదేశాలతో, యూఏఈ అధ్యక్షులు నరేందర్ గడ్చంద, ఫైనాన్స్ కమిటీ అధ్యక్షులు మహేందర్ దానవేని చొరవతో, దుబాయ్ లోని భారత కాన్సులేట్ సహకారంతో మృతదేహాన్ని స్వదేశానికి రప్పించారు.మృతదేహం బుధవారం రోజు సాయంత్రానికి స్వగ్రామం ఇటిక్యాలకు చేరుకుంది.





రామాయణ కథ--శుద్ధ పరబ్రహ్మ స్వరూప సాక్షాత్కారసాధన సోపానములు

(గత సంచిక తరువాయి)

రాముడు భరద్వాజాశ్రమం చేరుట :

గంగ యమున సంగమ ప్రదేశమున ప్రయాగలో రాముడు భరద్వాజ ముని ఆశ్రమాన్ని ప్రవేశిస్తాడు. ముని రామున్ని తన ఆశ్రమంలో నివశించమనగా "ఇచ్చటకు ప్రజలు వస్తూ పోతూయుంటూ ప్రశాంతతను భగ్నం చేస్తారు అని రాముడు అభ్యంతరం వ్యక్తం చేయగా రామనివాసానికి చిత్రకూట పర్వతం సరియైన నివాసంగా నిర్ణయిస్తారు. ముందుగా మనం భరద్వాజ జన్మవృత్తాంత అంతరార్థం తెలుసుకోవాలి.

ఉతథ్యుడనేవాడు బృహస్పతికి అన్న. ఉతథ్యుని భార్యపేరు మమత. మమత పూర్ణగర్భిణిగాయున్న సమయంలో బృహస్పతి ఆమెను బలత్కారముగా నిర్బంధించి రమిస్తాడు. కాని గర్భంలో యున్న శిశువు బృహస్పతి యొక్క వీర్యంను యోనిలోనికి పోకుండా బైటికి గెంటివేస్తుంది. అందుకు కోపగించిన బృహస్పతి ఆ గర్భస్థ శిశువును పుట్టుకతోనే అంధుడవగుదువు గాక అని శపిస్తాడు. ఆ గర్భస్థ శిశు దీర్ఘతముడుగా పెరిగి పెద్దవాడవుతాడు. క్రిందపడిన బృహస్పతి వీర్యం కూడా శిశువుగా ఏర్పడింది. ఆ శిశువును ఎవరు పోషించాలి అని బృహస్పతి, మమత సంస్కృత భాషలో వాదులాడుకున్నారు. "ద్వాజంభర" "ద్వాజంభర" అని సంస్కృతంలోను, తెలుగులో "నీవు తీసుకొనివెళ్ళు, నీవు తీసుకొనివెళ్ళు" అని అర్థం. ఆ రకంగా వారిరువురు వాదులాడుకొనగా ఆ శిశువుకు "భరద్వాజ" అని పేరు వచ్చింది. ఇలాంటి అశ్లీల కథలు పురాణాల్లో చాలా కనిపిస్తాయి. అవి వాచార్థంలో చాలా జుగుప్సా కరంగా యున్నప్పటికీ, అంతరార్థపరంగా మహత్తరమైన ఆధ్యాత్మిక గోప్యం దాగుంటుంది. పైన చెప్పిన భరద్వాజ జనన కథలోని అంతరార్థం ఇపుడు పరిశీలించుకుందాం. "ఉతథ్యుడు" అనగా 'ఉ' అనగా ప్రకృతి. ఓమ్ అంఉంమ్ అనే అక్షరాలున్నాయి. వాటిలోని ఉకారమునకు తైజస ప్రకృతి అని అర్థం. ఉంతథ్యుడు అనగా ప్రకృతియే సత్యమని తలచు మనోవృత్తి గలవాడు. అతని భార్య మమత అనగా ప్రకృతిపై మమకారము కలది. వీరిరువురు భార్యభర్తలు అనగా ప్రకృతికి వశపడి మమకారం ఉంటుంది కనుక వారిరువురు ఆలుమగలు. ఉతథ్యుని వలన మమత దీర్ఘతముని కన్నది అనగా అర్థం. "ప్రకృతియే నిత్యము అనుకునే మమకార ప్రవృత్తి వలన విడిపించుకోలేని అజ్ఞానం పుట్టింది వారిద్దరకు. (దీర్ఘ= విస్తారమైన, తమః = అజ్ఞానము) దీర్ఘతముడు ఉతథ్యునకు మమతకు జన్మించెను. అనగా ప్రకృతి మమకారాలకు అజ్ఞానం పుట్టిందని అర్థం / బృహస్పతి అనగా బృహత్ = గొప్పదైన వాచస్పతి = వేదవాక్కులకు ప్రభువు అనగా గొప్పదైన వేదవాక్కులకు ప్రభువు బృహస్పతి. బృహస్పతి మమతను బలాత్కరించి రమించాడంటే అర్థం. "ప్రకృతియే సత్యం

అని నమ్మియున్న మమతకు అహంకార మమకార వృత్తులు లేకుండా చేయడానికి యోగంతో హఠాత్తుగా బలత్కరించినపుడు పుట్టేది భరద్వాజ మనోవృత్తి. హఠయోగంలో ప్రాణాయామ సాధనలతో కుంభకంతో మనసును బలవంతంగా నిశ్చలము చేసి పరబ్రహ్మను సంధానం చేయడం.. జగించడం మమతను బృహస్పతి బలాత్కరించడం అని అంతరార్థం.

యోగ బలాత్కారముగా వాయునిరోధంతో యోగం అనగా పరమాత్మ స్వరూపంతో కలయిక కల్గించడం అని అర్థం. వాయువును కుంభకం చేసినంత కాలం మనసు కదలక నిశ్చలంగా యుంటుంది. మనస్సు నిశ్చలమైనపుడు వాసనలు (సంకల్పాలు) పుట్టనే పుట్టవు. మనస్సు నిర్వాసనాస్థితిని పొందితే బ్రహ్మానందానుభవం దానంతట అదే కలుగుతుంది. ఈ విధమైన హఠయోగం ప్రాణాయామము వలన జన్మించినవాడు భరద్వాజుడు. బలవంతంగా బృహస్పతి మమతతో రమించాడు అనగా ఇదీ అర్థం. భర = బరువుతో, ద్వా = రెండింటి వల్ల, జ= జన్మించినది. బలవంతంగా హఠయోగంతో ప్రాణాయామంతో మనస్సు నిశ్చలం బ్రహ్మానందానుసంధానం కల్గించి ఆ తర్వాత ప్రాణాయామయోగం విడిచినపుడు కూడా మొదటి అనుభవాన్ని నిల్పుకోవాలి. కుంభకం విడిచిన వెంటనే మనసు చంచలత పొంది వాసనలందు చిక్కుకొన్నచో ప్రకృతితో పరవశం చెందినచో సాధకుడు ప్రమాదపరిస్థితిలో పడే స్థితి ఈ హఠయోగంలో ఉంది. కావున సాధకుడు జాగరూకత వహించకపోతే నూటికి 90 మంది కుంభకం వలన కల్గిన సిద్ధుల మహిమలు యొక్క మోజులో ప్రకృతిమాయలో పడి మోక్షానికి దూరం అవుతుంటారు. మహిమలు ప్రకటించే యోగసాధనలో ఆగిపోయి యోగభ్రష్ఠతపొందే ప్రమాదం ఈ హఠయోగంలో యుంది. కావున అచల సాంప్రదాయకులు ఈ హఠయోగం జోలికి పోరు. అందుకే భాగవత కృష్ణదేశికేంద్రులు "ఏ సాధన నీ కెందుకు వీసానికి పనికిరాదు... సాధనలందు మరిగితే పూర్ణబోధ వంటబట్టదు అన్నారు. కావున భరద్వాజుని జన్మవృత్తాంతంలో అంతరార్థం ఏమిటంటే శ్రీరాముడు భరద్వాజ ఆశ్రమం ముందుగా ప్రవేశించాడు అనగా హఠయోగ ప్రాణాయామ సాధనకు ఆలోచించాడని అర్థం. కాని భరద్వాజ ఆశ్రమంలో శ్రీరాముడు ఉండటానికి ఇష్టపడలేదు అనగా అంతరార్థం "నేను, సీత, నీ ఆశ్రమంలో యుంటే పౌరజనులు వస్తూ చూస్తూ పోతూ యుంటారు. ఆ కారణం చేత ప్రశాంతత యుండదు కావున నేను ఈ ఆ శ్రమంలో యుండను అని రాముడు అంటాడు. అనగా హఠయోగ సాధనలో కుంభకం విడిచినపుడు ప్రకృతి వాసనలు ఆవహించే లక్షణం యుంది. ఆ కారణం చేత నేను హఠయోగంతో 14 ఇంద్రియాలకు ప్రశాంతస్థితిని కల్గించడాని ఇష్టపడను అని రాముడు తలంచాడు. అనగా హఠయోగాన్ని రాముడు ఇష్టపడలేదు అని అంతరార్థం. తర్వాత భరద్వాజుడు చిత్రకూటం రాముని నివాసానికి యోగ్యమైన స్థలంగా నిర్ణయిస్తాడు. చిత్రకూటం అనగా అంతరార్థం చిత్ ం త్ర ం కూటం = చిత్రకూటం. చిత్ అనగా జ్ఞానం, సత్ ం చిత్ ం ఆనందం అనగా శాశ్వత మును, జ్ఞానమును అయిన ఆనందమే పరబ్రహ్మస్వరూపం. చిత్ అనగా జ్ఞానమును, త్ర అనగా రక్షించునట్టి, కూటం అనగా నిశ్చలస్థితి. జ్ఞానముచే రక్షింపబడిన నిశ్చలస్థితి అదియే చిత్రకూటం. అదియే సచ్చిదానంద స్వరూపం.
పద్నాలుగు ఇంద్రియాలను నిశ్చలస్థితిలో యుంచి ప్రశాంతస్థితిని సాధించాలంటే జ్ఞానమార్గం ఒక్కటే శ్రేష్ఠమైన సాధనం. ఇతర సాధనలన్నీ అపాయముతో కూడినవే. కావున జ్ఞానమార్గం ఒక్కటే నిరపాయకరమని సాధకుడు నిశ్చయించుకొనుటయే చిత్రకూటపర్వతంపైన రాముడు సీత లక్ష్మణులతో నివసించడానికి ఎన్నుకొన్నాడన్న దానిలో అంతరార్థం. ఈ మార్గాన్ని హఠయోగులు కాదనరని చెప్పడమే భరద్వాజుడు రామునకు చిత్రకూట పర్వతాన్ని నిర్దేశం చేశాడన్నదాని అంతరార్థం.

(ఇంకావుంది)

తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా క్షేత్రస్థాయి పరిశీలన

- అధికారులకు కీలక ఆదేశాలు, ప్రజలకు హెచ్చరికలు

అనకాపల్లి అక్టోబర్ :28(సత్యదీపిక ఉదయం బ్యూరో)

జిల్లాలో తుఫాను ప్రభావం, భారీ వర్షాల నేపథ్యంలో అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అనకాపల్లి, బుచ్చయ్యపేట మండలాల్లోని పలు ముంపు, సమస్యాత్మక ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించారు. నీటి ప్రవాహం, వంతెనల పరిస్థితి, ముంపు ముప్పు ఉన్న గ్రామాలను స్వయంగా



పరిశీలించి క్షేత్రస్థాయి అధికారులకు తగిన రక్షణ చర్యలపై ఆదేశాలు జారీ చేశారు.?ఈ పర్యటనలో భాగంగా ఎస్పీ అనకాపల్లి మండల పరిధిలోని వెంకుపాలెం వద్ద గల శారదా నది ప్రవాహాన్ని పరిశీలించారు. పెద్దేరు రిజర్వాయర్ నుండి నీటిని విడుదల చేసినందున నదిలో నీటి ఉధృతి పెరుగుతోందని, దిగువ ప్రాంత ప్రజలు పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అనంతరం సుందరయ్యపేట నుండి వెంకుపాలెం వెళ్లే మార్గంలో ఉధృతంగా ప్రవహిస్తున్న వెదుళ్ళగడ్డ కాజ్‌వే/బ్రిడ్జి ప్రాంతాన్ని సందర్శించి రాకపోకలను నిలిపివేయాలని ఆదేశించారు. అలాగే బుచ్చయ్యపేట మండలంలోని వడ్డాది బ్రిడ్జి, విజయరామరాజుపేట ప్రాంతాలను పరిశీలించారు. వడ్డాది వద్ద ఉన్న డౌన్ కాజ్‌వే పూర్తిగా నీట మునిగిపోగా, విజయరామరాజుపేట వద్ద టెంపరరీ కాజ్‌వే వరద ప్రవాహానికి కొట్టుకుపోయిన పరిస్థితిని సమీక్షించారు. వడ్డాది పైవంతెన పాతది కావడంతో ప్రమాదాలను నివారించేందుకు వైద్య అత్యవసరాలు, నిత్యావసరాలు (రేషన్/మెడిసిన్) వంటి ఎమర్జెన్సీ వాహనాలను మాత్రమే అనుమతించాలని, సాధారణ వాహన రాకపోకలను నియంత్రించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ:"జలాశయాల నుంచి దిగువకు నీటిని విడుదల చేసే ముందే లోతట్టు ప్రాంత గ్రామాల ప్రజలకు ముందస్తు హెచ్చరికలు (వార్నింగ్) జారీ చేయాలి.""దిగువ ప్రాంత పోలీస్ స్టేషన్ల ఎస్హెచ్ఓలను వ్యక్తిగతంగా అప్రమత్తం చేసి, నిరంతరం అప్రమత్తంగా ఉంచాలి.వరద ఉధృతి తగ్గేవరకు ప్రజలు, రైతులు వాగులు, వంకలు, నదులు దాటకూడదు. చేపల వేట వంటి ప్రమాదకర పనులకు ఎవరూ వెళ్లరాదు"."వంతెనలు, కాజ్‌వేలపై నీరు ప్రవహిస్తున్నప్పుడు ద్విచక్ర వాహనాలు గానీ, ఇతర వాహనాలతో గానీ రోడ్లు దాటే ప్రయత్నం చేయవద్దు"."ప్రజల అత్యవసర సహాయం, రక్షణ చర్యల నిమిత్తం బుచ్చయ్యపేట తదితర ప్రాంతాలకు అదనపు పోలీసు బలగాలతో పాటు ఎస్డీఆర్ఎఫ్ (ఎస్డిఆర్ఎఫ్), ఎన్డీఆర్ఎఫ్ (ఎన్డిఆర్ఎఫ్) బృందాల సేవలను సిద్ధంగా ఉంచడం జరిగింది". ఈ తనిఖీలలో జిల్లా ఎస్పీతో పాటు అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ పి.వి.వి.నరసింహారావు, ఎస్.బి సిఐ బాల సూర్యారావు, అనకాపల్లి రూరల్ సిఐ అశోక్ కుమార్, బుచ్చయ్యపేట సిఐ కోటేశ్వరరావు, ఎస్సైలు మనోజ్ కుమార్, రవికుమార్ తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

భారీ వర్షంలోనూ ఆగని వైసీపీ ఎన్నికల ప్రచారం

- గోపాలపురంలో ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిసిన జెడ్పీటీసీ అభ్యర్థి బమ్మిడి దుర్యోధనరావు, ఎంపీటీసీ అభ్యర్థి రొనంకి సుగుణ

పలాస,అక్టోబర్ 28 (సత్యదీపిక ఉదయం బ్యూరో శంకర్):

భారీ వర్షం కురుస్తున్నప్పటికీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభ్యర్థులు ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. పలాస మండలం లక్ష్మీపురం ప్రాదేశిక పరిధిలోని గరుడకండి పంచాయతీ గోపాలపురం గ్రామంలో బుధవారం వైసీపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించి ఓటర్లను కలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పలాస వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెడ్పీటీసీ అభ్యర్థి బమ్మిడి దుర్యోధనరావు, ఎంపీటీసీ అభ్యర్థి రొనంకి సుగుణ పాల్గొని గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడారు. ఎన్నికల్లో తమకు మద్దతు ఇవ్వాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. గ్రామస్థుల సమస్యలు, స్థానిక అవసరాలను తెలుసుకుంటూ ప్రజలతో మమేకమయ్యారు.వర్షాన్ని సైతం లెక్కచేయకుండా అభ్యర్థులు, పార్టీ శ్రేణులు ప్రచారంలో పాల్గొనడం కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపింది. ఎన్నికల నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో ఓటర్లను నేరుగా కలుసుకుంటూ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తున్నారు. ఇంటింటి ప్రచారం ద్వారా ప్రజల మద్దతు కూడగట్టేందుకు నాయకులు, కార్యకర్తలు ప్రయత్నిస్తున్నారు.ఈ ప్రచార కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పలాస మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.



వికసిత భారత నిర్మాణంలో యువత భాగస్వాములు కావాలి

- 2047 నాటికి ప్రపంచంలో అగ్రస్థానమే లక్ష్యం
- యువతతో ముఖాముఖిలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి

మంచిర్యాల,అక్టోబర్ 28, సత్యదీపిక ఉదయం :

వికసిత భారత నిర్మాణంలో యువత తమ ఆలోచనలు, ఆవిష్కరణలతో భాగస్వాములు కావాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి పిలుపునిచ్చారు. వికసిత



భారత్ 2047 లక్ష్యంలో భాగంగా మంచిర్యాల పట్టణంలోని వాగ్దేవి డిగ్రీ కళాశాల విద్యార్థులతో ఆయన ముఖాముఖి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆశయానికి అనుగుణంగా 2047 నాటికి భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రస్థానంలో నిలిపేందుకు యువత కృషి చేయాలని అన్నారు. విద్య, ఉపాధి, పరిశ్రమల స్థాపన, వ్యవసాయ రంగాల్లో అభివృద్ధికి అవసరమైన సంస్కరణలపై విద్యార్థులు తమ అభిప్రాయాలను వెల్లడించారని తెలిపారు. యువతే దేశానికి బలమని, నూతన ఆవిష్కరణలతో దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని కోరారు. రాజకీయ ఆందోళనలతో దృష్టి మళ్లించుకోకుండా భవిష్యత్తుపై దృష్టి సారించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అమిరిశెట్టి రాజ్‌కుమార్, కార్పొరేటర్ కస్తూరి నాగరాజు, బేర సత్యనారాయణ, బోట్ల సత్యం, కమలాకర్ రావు, ఆడే ప్రేమ్‌సింగ్, ఆకుల అశోక్ వర్ధన్, రాకేష్ రెన్వ, నాగుల రాజన్న, మెరెడిగొండ శ్రీనివాస్, ముల్కాల్ల కుమార్, బూర్ల చిరంజీవి, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాలలో శాంతిభద్రతలు అస్తవ్యస్తం!

- యువ ఐపీఎస్ అధికారిని నియమిస్తేనే ప్రశాంతత సాధ్యం- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నడిపెల్లి విజిత్ కుమార్ డిమాండ్

మంచిర్యాల, అక్టోబర్ 28,సత్యదీపిక ఉదయం :

మంచిర్యాల పట్టణంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, పరిస్థితులను చక్కదిద్దేందుకు కొత్తగా నియమితులైన యువ ఐపీఎస్ అధికారిని మంచిర్యాలకు పంపించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నడిపెల్లి విజిత్



కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.అధికార కాంగ్రెస్ పార్టీలోని అంతర్గత విభేదాలు, పరస్పర దాడులతో మంచిర్యాల ప్రాంతంలో అశాంతి నెలకొందని ఆరోపించారు. దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కోరారు. ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు, ఇతర కాంగ్రెస్ నాయకుల మధ్య విభేదాలపై మంత్రి, ఎంపీ స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేదలకు ఇళ్ల కేటాయింపులో పారదర్శకత పాటించాలని విజిత్ కుమార్ అన్నారు. ఇళ్ల కోసం 17 వేల మంది దరఖాస్తు చేసుకోగా, కేవలం 804 మందిని మాత్రమే ఎంపిక చేయడంపై ప్రశ్నించారు. మిగతా దరఖాస్తులను ఏ ప్రాతిపదికన తిరస్కరించారో అధికారులు వివరించాలని కోరారు.మైనింగ్‌పై చర్యలు తీసుకోవాలి.పట్టణ పరిసరాల్లో అక్రమ మైనింగ్ జరుగుతోందని, అర్ధరాత్రి వేళ టిప్పర్ల రాకపోకలతో ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని ఆరోపించారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేకు సంబంధించిన ఆర్థిక లావాదేవీలపై కూడా పలు ప్రశ్నలు లేవనెత్తారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

బీసీలను ఉద్ధరిస్తానని వచ్చి నట్టేట ముంచారు!

కల్వకుంట్ల కవితపై పేరం అలేఖ్య విమర్శలు

జెండాలు కాదు.. ఎజెండా కావాలి -- బీసీలకు 52 శాతం వాటా కల్పించాలి

మంచిర్యాల,అక్టోబర్ 28,సత్యదీపిక ఉదయం : బీసీల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తానని ముందుకు వచ్చి, ఇప్పుడు ఉద్యమాన్ని విస్మరించారని కల్వకుంట్ల కవితపై బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు, హైకోర్టు న్యాయవాది పేరం అలేఖ్య విమర్శించారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం గతంలో ఉద్యమాలు, ధర్నాలు చేపట్టి బీసీల్లో ఆశలు రేకెత్తించిన కవిత.. ప్రస్తుతం రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యమిస్తున్నారని ఆరోపించారు.బీసీలు రాజకీయ ప్రలోభాలకు గురికాకుండా తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని ఆమె పిలుపునిచ్చారు. బీసీలకు జెండాలు అవసరం లేదని, తమ హక్కులను సాధించే ఎజెండా కావాలని స్పష్టం చేశారు. బీసీల జనాభా ఆధారంగా కులగణన చేపట్టాలని, 52 శాతం వాటా కల్పించాలని, బీసీ ఉప ప్రణాళిక తీసుకొచ్చి బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధనకు కవిత చిత్తశుద్ధితో కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం సీనియర్ నాయకురాలు కుమ్మరి కోడూరి లీలావతి ప్రజాపతి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు పోతు విజయ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీకి షాక్.. టీడీపీలోకి 20 కుటుంబాలు

- పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష సమక్షంలో పార్టీ చేరికలు
- కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే

పలాస,సత్యదీపిక ఉదయం బ్యూరో శంకర్ :

మందస మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. రాంపురం పంచాయతీ పరిధిలోని బిడిమి, కొత్త బిడిమి గ్రామాలకు చెందిన 20 కుటుంబాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి టీడీపీలో చేరినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. పలాస ఎమ్మెల్యే



కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గౌతు శిరీష వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఇప్పటివరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తలుగా పనిచేసిన పలువురు నాయకులు, వారి కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీలో చేరారు. రెండు గ్రామాలకు చెందిన కుటుంబాలు టీడీపీలో చేరడంతో రాంపురం పంచాయతీ పరిధిలో పార్టీ బలోపేతానికి మరింత తోడ్పాటు లభించనుందని పార్టీ నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌతు శిరీష పార్టీలో చేరిన వారిని ఆత్మీయంగా స్వాగతించి, పార్టీ కండువాలు కప్పి తెలుగుదేశం కుటుంబంలోకి ఆహ్వానించారు. పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములవుతూ ప్రజలకు సేవ చేయాలని ఆమె సూచించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

పార్టీలో చేరిన ముఖ్య కార్యకర్తలు

బిడిమి, కొత్త బిడిమి గ్రామాలకు చెందిన రత్నాల భీమారావు,జుత్తు గణపతి,బొడ్డు దుర్యోధన, సోర్ర జానారావు, జుత్తు కృష్ణమూర్తి, మంగి పుణేష్, జుత్తు చంద్రయ్య తదితరులు టీడీపీలో చేరారు. వీరితో పాటు ఆయా గ్రామాలకు చెందిన ఇతర కుటుంబాల సభ్యులు కూడా పార్టీలో చేరినట్లు తెలిపారు.ఈ చేరికలతో మందస మండలంలోని రాంపురం పంచాయతీ పరిధిలో తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొంది. స్థానికంగా పార్టీ కార్యకలాపాలను మరింత విస్తరించేందుకు ఈ చేరికలు దోహదపడతాయని పార్టీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

జర్నలిస్టుల హక్కుల సాధనలో ఐఎఫ్‌డబ్ల్యూజే కీలక పాత్ర

- జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలి
- పెండింగ్ సమస్యలను పరిష్కరించి సంక్షేమ పథకాలు అమలు చేయాలి- ఘనంగా ఐఎఫ్‌డబ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మంచిర్యాల, అక్టోబరు 28,సత్యదీపిక ఉదయం :

జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, ఉద్యోగ భద్రత, పత్రికా స్వేచ్ఛ సాధన కోసం ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్‌డబ్ల్యూజే) ఏడు దశాబ్దాలకు పైగా పోరాడుతోందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మిట్టపల్లి మధు అన్నారు. ఐఎఫ్‌డబ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని చింతపండువాడలో గల టీడబ్ల్యూజేఎఫ్ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జర్నలిస్టులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా మిట్టపల్లి మధు మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టులపై దాడులు, బెదిరింపులు, అక్రమ కేసులు పెరుగుతుండటం ఆందోళనకరమన్నారు. జర్నలిస్టుల రక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో జర్నలిస్టులపై దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.అరవై ఏళ్లు దాటిన సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ సదుపాయం కల్పించాలని, వారి కుటుంబాలకు వైద్య సదుపాయాలు, సామాజిక భద్రత కల్పించాలని అన్నారు. జర్నలిస్టులకు గతంలో అందుబాటులో ఉన్న రైల్వే ప్రయాణ రాయితీలను పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరారు.అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయడంతో పాటు ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణ పథకాలు, ఆరోగ్య బీమా, పిల్లల విద్యకు ఆర్థిక సహాయం అందించాలని నాయకులు సూచించారు. చిన్న, మధ్యస్థ పత్రికల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు వేతన భద్రత కల్పించి, వర్తించే కార్మిక చట్టాల ప్రకారం వారి హక్కులను పరిరక్షించాలని కోరారు. విధి నిర్వహణలో ప్రమాదాలకు గురైన వారికి ఆర్థిక సహాయం అందించాలని, మరణించిన జర్నలిస్టుల కుటుంబాలను ఆదుకోవాలని పేర్కొన్నారు. మహిళా జర్నలిస్టులకు సురక్షితమైన పని వాతావరణం కల్పించాలని అన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర, జిల్లా స్థాయిలో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలని, పెండింగ్ దరఖాస్తులను నిర్ణీత గడువులో పరిష్కరించాలని నాయకులు కోరారు. జిల్లా కలెక్టర్, సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులతో క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.జర్నలిస్టు సంఘాలు ఐక్యంగా ఉంటూ సభ్యుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని సీనియర్ పాత్రికేయులు పిలుపునిచ్చారు. క్రమశిక్షణ, పారదర్శకత, సేవాభావంతో సంఘాలను బలోపేతం చేసుకోవాలని, జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ కోసం సమన్వయంతో పోరాడాలని అన్నారు.ఐఎఫ్‌డబ్ల్యూజే 1950 అక్టోబరు 28న న్యూఢిల్లీలో ఆవిర్భవించిందని జర్నలిస్టుల హక్కులు, పత్రికా స్వేచ్ఛ పరిరక్షణ కోసం ఈ సంస్థ దేశవ్యాప్తంగా పనిచేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సత్య గౌడ్,ఉపాధ్యక్షుడు కామెర వెంకటస్వామి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కోడూరి శ్రీనివాస్, సతీష్ చారి,శ్రీనాథ్, సందీప్, వేణుగోపాల్ గౌడ్, సుమన్,రాజేష్,నరేష్,శ్రీనాథ్ తదితర జర్నలిస్టులు, సంఘ నాయకులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

- ఉద్యోగుల నిరాహార దీక్షకు బహుజన్ సమాజ్ పార్టీ సంఘీభావం

మంచిర్యాల,అక్టోబర్ 28, సత్యదీపిక ఉదయం :

జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని బహుజన్ సమాజ్ పార్టీ పెద్దపల్లి పార్లమెంటు ఇన్‌చార్జి కాదాసి రవీందర్ డిమాండ్ చేశారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ ఎదుట గత 16 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న వివిధ కేడర్ల ఉద్యోగులకు ఆయన సంఘీభావం తెలిపారు.తెలంగాణలో వివిధ విభాగాల్లో సేవలందిస్తున్న 17 వేల మంది జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులను ప్రభుత్వం వెంటనే క్రమబద్ధీకరించాలని కోరారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు పరిష్కారమయ్యే వరకు బహుజన్ సమాజ్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు ముల్కాల



రాజేంద్రప్రసాద్, ఈసీ సభ్యురాలు సెట్టి ప్రవళిక, మంచిర్యాల నియోజకవర్గ ఇన్‌చార్జి పెట్టం చంద్రశేఖర్, అధ్యక్షుడు బండారి రాజ్‌కుమార్, చెన్నూరు నియోజకవర్గ ఇన్‌చార్జి దుర్గం గంగారాం, అధ్యక్షుడు గాజుల శంకర్, ఉపాధ్యక్షుడు ఎండీ మాతిన్ ఖాన్, బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు దాగం శ్రీనివాస్, బామ్‌సెఫ్ జిల్లా కన్వీనర్ సెట్టి శంకరయ్య, నాయకుడు చింతల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ డిజిటల్ రేషన్ కార్డులు అందించడమే లక్ష్యం

- మేయర్ దర్ని మధుకర్ చేతుల మీదుగా ఎనిమిది డివిజన్లలో పంపిణీ ప్రారంభం

మంచిర్యాల, అక్టోబరు 28,సత్యదీపిక ఉదయం :

అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే లక్ష్యమని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్ తెలిపారు. బుధవారం మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని 4, 5, 6, 7, 2, 27, 28, 26వ డివిజన్లలో డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పలు పథకాలను అమలు చేస్తోందని, వాటి ప్రయోజనాలు అర్హులకు అందాలంటే తెల్ల రేషన్ కార్డు కీలకమని పేర్కొన్నారు. డిజిటల్ కార్డుల ద్వారా పారదర్శకమైన సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు నాయకత్వంలో నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ



కార్యక్రమంలో కార్పొరేటర్లు వేల్పుల రవీందర్,కొండ్ర రాజేశ్వరి లింగయ్య, అమృత్ రాజ్ కుమార్, గుమ్మడి శ్రీనివాస్, తోటపల్లి రాజేశ్వరి, వనపర్తి కేత రాజేష్, ఇరగదిండ్ల రవి, కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జిలు అంగిడి రాజేష్, బత్తుల స్వామి, మారు మల్లయ్య, కొత్త రమేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి పాంచజన్య సభను విజయవంతం చేయాలి

- మాజీ కార్మిక శాఖ మంత్రి బోడ జనార్దన్ పిలుపు

బెల్లంపల్లి, అక్టోబర్ 28, సత్య దీపిక ఉదయం:

ఈ నెల 30న ఇంద్రవెల్లిలో నిర్వహించనున్న పాంచజన్య బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ కార్మిక శాఖ



మంత్రి బోడ జనార్దన్ టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బుధవారం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో ఆయన ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాంచజన్య బహిరంగ సభకు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు.అనంతరం బోడ జనార్దన్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యాయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడుస్తున్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆరోపించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ప్రజలను మోసం చేశాయని విమర్శించారు. రెండు ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజలకు వివరించడంతోపాటు ప్రజా సమస్యలను ప్రస్తావించేందుకు ఇంద్రవెల్లిలో పాంచజన్య బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని పేర్కొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో టీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి సిద్ధం శెట్టి సాజన్, బెల్లంపల్లి ఇన్‌చార్జి బండారి శ్రీనివాస్ గౌడ్, మంచిర్యాల నియోజకవర్గ ఇన్‌చార్జి మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు శేషికాంత్‌తో పాటు కార్యకర్తలు స్వరాజ్, మహంతి, కార్తీక్, శ్రీనాథ్, రేవంత్, శ్రావణ్, సల్ల సాయి, ప్రేమ్, ఇందూరి సాయి, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం

బెల్లంపల్లి, అక్టోబర్ 28, సత్యదీపిక ఉదయం

బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద బుధవారం జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. ఈసందర్భంగా జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని, ఆకలితో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని, దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా 2012 ఏప్రిల్ 13న ప్రారంబించామన్నారు. దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. నేడు 446వ సారి నేత్రదాత నేలకంటి రామస్వామి జ్ఞాపకార్థం జనహిత అన్నపూర్ణ శాశ్వత అన్నదాతల సహకారంతో యాచకులకు, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ అన్నదాన కార్యక్రమం ద్వారా సుమారు 180 మందికి అన్నదానం చేశామన్నారు. ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కోసం మరింత మంది దాతలు ముందుకు రావాలని, సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేత్రదాత కుటుంబ సభ్యులు, జనహిత సేవా సమితి ప్రచార కార్యదర్శి, నేత్రదాత కమిటీ బాద్యుడు డోలి సుకుమార్, కార్యవర్గ సభ్యులు ఎల్లల పోశం, నిచ్చకోల గురుస్వామి, బోనాల సతీష్, రాపెల్లి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సాఫ్ట్ బాల్ పోటీలకు సిఓఈ విద్యార్థి

బెల్లంపల్లి, అక్టోబర్ 28, సత్యదీపిక ఉదయం

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ 6వ తరగతి విద్యార్థి వేల్పుల రిషి జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికయ్యాడు. 11వ తెలంగాణ రాష్ట్రస్థాయి అండర్ 13 మినీ సబ్ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ సాఫ్ట్ బాల్ చాంపియన్షిప్ పోటీలలో అత్యుత్తమ



ప్రతిభ కనబరిచి బెస్ట్ ఆల్ రౌండ్ ప్లేయర్ గా నిలిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక అవడం పట్ల జిల్లా అసోసియేషన్ కార్యదర్శి కిరణ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి వెంకటేష్,కోచ్ లు జిశాన్,అంజని ప్రసాద్, ప్రిన్సిపల్, పిఈటిలు శుభాకాంక్షలు తెలిపారు. జాతీయస్థాయి పోటీల్లోను రాణించాలని వారు ఆకాంక్షించారు.

Regd.No.197/2012

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL/26/A4267

సత్య దీపిక

ఉదయం

www.satyadeepikaudayam.com

తెలంగాణ ప్రజల గొంతుక ..నిజాలు వెలుగుల్లోకి

SRI SAI VRUDDHA ASHRAMA WELFARE SOCIETY

ఢిల్లీలో 'ఇన్వెస్ట్ తెలంగాణ'కు

సన్నాహాలు

- ఈ నెల 29న గ్లోబల్ సమ్మిట్ కర్టెన్ రైజర్.. విజయవంతం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం

8లో



హైదరాబాద్‌లో తాగునీటి సమస్య తలెత్తొద్దు!

- నీటి సరఫరాపై అప్రమత్తంగా ఉండాలి..
అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం



హైదరాబాదు బ్యూరో,సత్యదీపిక ఉదయం :

రాజధాని హైదరాబాద్ నగరంలో ఎట్టి పరిస్థితుల్లోనూ తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. తాగునీటి సరఫరా విషయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రిజర్వాయర్లలో నీటి నిల్వలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని చెప్పారు.క్యూర్ పరిధిలో మంచినీటి సరఫరా,ఎస్టీపీల నిర్మాణం, ట్రీటెడ్ వాటర్ వినియోగంపై ఎంసీఆర్‌హెచ్ ఆర్డీ బోధి పెవిలియన్‌లో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఎల్‌నినో నేపథ్యంలో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని క్యూర్ ప్రాంత పరిధిలోని మురుగునీటి శుద్ధి కేంద్రాలు (ఎస్టీపీలు) వంద శాతం సామర్థ్యంతో పని చేసేలా చూడాలని ఆదేశించారు. సెక్రటేరియట్‌తో పాటు సీఎంఓ, అవుటర్ రింగ్,మెట్రో రైల్,ఇతర శాఖల కార్యాలయాల్లో పచ్చదనం నిర్వహణ కోసం, ఇతర అవసరాలకు శుద్ధి చేసిన నీటిని వినియోగించేలా చూడాలని తెలిపారు.

(మిగితా....8లో)

పాత్రికేయులు లేని సమాజం చీకటిమయం

-రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్ ప్రొఫెసర్ పురుషోత్తం

-ఘనంగా ఐఎఫ్ డబ్ల్యూజే 76 వ వ్యవస్థాపక వేడుకలు

8లో





మాక్ పార్లమెంట్‌లో మస్కాపూర్

విద్యార్థుల సత్తా

.. స్పీకర్‌గా అంకార్ ఖుషికి తృతీయ బహుమతి

ఖానాపూర్, సత్య దీపిక ఉదయం.

జిల్లా విద్యాశాఖ, నిర్మల్ ఆధ్వర్యంలో పీఎం శ్రీ పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన 'మాక్ పార్లమెంట్' పోటీలలో జెడ్.పి. ఎస్.ఎస్. మస్కాపూర్ పాఠశాల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచారు. జిల్లా వ్యాప్తంగా పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో మస్కాపూర్ విద్యార్థులు తమ వాగ్ధాటితో విశేషంగా ఆకట్టుకున్నారు.ఈ మాక్ పార్లమెంట్‌లో జెడ్.పి.ఎస్.ఎస్. మస్కాపూర్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని 'అంకార్ ఖుషి' స్పీకర్‌గా, అదే తరగతికి చెందిన 'ఐనవేణి నందిని' ప్రతిపక్ష నేతగా వ్యవహరించారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచి సభను సమర్థవంతంగా నడిపించిన అంకార్ ఖుషి జిల్లా స్థాయిలో తృతీయ బహుమతిని కైవసం చేసుకుంది. ప్రతిపక్ష నేతగా నందిని కూడా తన వాదనలతో అందరి మన్ననలు పొందింది. విద్యార్థుల ప్రతిభను జిల్లా విద్యాధికారి దర్శనం భోజన్న ప్రత్యేకంగా అభినందించి ప్రశంసాపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో వేల్పూరి నర్సయ్య ,సోషల్ స్టడీస్ ఫోరమ్ ప్రధాన కార్యదర్శి భూషణ్, డి.ఆర్.పి.లు రామ్ నరేష్, రాఘవేందర్, సాయికిరణ్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.జిల్లా స్థాయిలో అద్భుత ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చిన విద్యార్థులను, సోషల్ స్టడీస్ టీచర్ అయిన గైడ్ టీచర్ కుర్ర శేఖర్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాడి శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

భూ సంబంధిత పెండింగ్ దరఖాస్తులను

నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల ప్రతినిధి,సత్యదీపిక ఉదయం

భూ సంబంధిత పెండింగ్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేసి, సంబంధిత రికార్డులను పరిశీలిస్తూ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు తో కలిసి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎ.డి., తహసిల్దార్లతో భూ సంబంధిత అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ



సి సి ఎల్ ఏ ఆదేశాల మేరకు భూదాన్ భూములకు సంబంధించిన దాన పత్రాలు, పంపిణీ పత్రాలను గుర్తించి, భూదాన్ చట్టం ప్రకారం నిర్దేశించిన ఫార్మాట్లలో వివరాలను స్కాన్ చేసి అప్లోడ్ చేయాలని తెలిపారు. భూ సంబంధిత కోర్టు కేసుల ప్రస్తుత స్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, అవసరమైన కౌంటర్లు దాఖలు చేయాలని తెలిపారు. రీసర్వే ప్రక్రియను వేగవంతం చేసేందుకు అవసరమైన అదనపు జిఎన్ఎస్ఎస్ రోవర్ పరికరాలను సమకూర్చుకొని, నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు.

మిగితా..8లో

రోడ్డు ప్రమాద బాధితులకు

మెరుగైన వైద్యం అందించాలి

- జిల్లా కలెక్టర్ రాజర్షిషా

అదిలాబాదు ప్రతినిధి,సత్యదీపిక ఉదయం:

రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ, బాధితులకు అందుతున్న వైద్య సహాయం, పీఎం రహత్' పథకం పై బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆయన సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించేలా అధికారులు సమన్వయంతో



ఎ ని చో య్ గా లని ఆదేశించారు. జిల్లాలోని అన్ని ప్రధాన ఆసుపత్రుల్లో అత్యవసర వైద్య సేవలను మరింత పటిష్టం చేయాలని, ముఖ్యంగా జనరల్ ఫిజిషియన్, న్యూరో, ఆర్థో వైద్య నిపుణులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం రిమ్స్ ఆసుపత్రికి రోడ్డు ప్రమాద కేసులు ఎక్కువగా వస్తున్నందున, రిమ్స్ పై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఉట్నూర్, ఇచ్చోడ ప్రాంతాల నుంచి వచ్చే బాధితుల కేసులను వెంటనే రిమ్స్ ఆసుపత్రికి త్వరగా చేరవేసేలా రవాణా శాఖ అధికారులు, పోలీసు సిబ్బంది సమన్వయంతో వ్యవహరించాలని ఆదేశించారు. అలాగే, రిమ్స్ డైరెక్టర్, డీఎంహెచ్‌వో పరస్పరం సమన్వయం చేసుకొని వైద్య సేవల తీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. కేంద్ర ప్రభుత్వానికి చెందిన 'పీఎం రహత్' పథకం కింద రోడ్డు ప్రమాద బాధితులకు ఆర్థిక భరోసా లభిస్తుందని, పథకం ద్వారా ప్రమాదంలో గాయపడిన ఒక్కో పేషెంట్‌కు వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 1.50 లక్షల వరకు వెచ్చించడానికి అవకాశం ఉంటుందని, అర్హులైన బాధితులు ఈ సేవలను సద్వినియోగం చేసుకునేలా అధికారులు విస్తృతంగా అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా. సాధన, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ రోహిత్, ఆరోగ్యశ్రీ జిల్లా మేనేజర్ సత్యనారాయణ, టీం లీడర్ వ్యాస్, 108 కోఆర్డినేటర్ శేఖర్, ఈ-దార్ మేనేజర్ నితిన్, తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

భైంసా సమగ్రాభివృద్ధికి

మాస్టర్ ప్లాన్

- 2040 అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పన
- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ ప్రతినిధి,సత్యదీపిక ఉదయం :

భైంసా పట్టణ సమగ్రాభివృద్ధికి మాస్టర్ ప్లాన్ కీలకంగా దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. పట్టణంలో పెరుగుతున్న జనాభా, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు మాస్టర్ ప్లాన్‌ను రూపొందిస్తున్నట్లు తెలిపారు.బుధవారం భైంసా పురపాలక కార్యాలయంలో మాస్టర్ ప్లాన్ అమలుపై రెండో కన్సల్టేటివ్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మాస్టర్ ప్లాన్‌పై



సంబంధిత స్టేక్‌హోల్డర్లతో ఇప్పటికే కలెక్టరేట్‌లో తొలి కన్సల్టేటివ్ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ప్రస్తుత ముసాయిదా మాస్టర్ ప్లాన్‌పై అధికారులకు, ప్రజాప్రతినిధులకు, సంబంధిత వర్గాలకు ఏవైనా సందేహాలు, అభ్యంతరాలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.తాజా గణాంకాల ప్రకారం భైంసా పట్టణ జనాభా సుమారు 60 వేల వరకు ఉందని, భవిష్యత్‌లో జనాభా మరింత పెరిగే అవకాశం ఉన్నందున అందుకు అనుగుణంగా పట్టణ ప్రణాళిక ఉండాల్సిన అవసరం ఉందన్నారు. 2040 నాటికి పట్టణ అవసరాలను దృష్టిలో ఉంచుకొని రహదారులు, విద్యాసంస్థలు, ఆసుపత్రులు, మైదానాలు, పార్కులు తదితర మౌలిక సదుపాయాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్‌లో ప్రాధాన్యం ఇస్తున్నట్లు పేర్కొన్నారు.అందరి సహకారం, సూచనలతో భైంసా మాస్టర్ ప్లాన్‌ను అమలు చేసి పట్టణ సర్వతోముఖాభివృద్ధికి కృషి చేద్దామని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. మాస్టర్ ప్లాన్ అందరికీ ఆమోదయోగ్యంగా ఉండేలా రూపొందించాలని సూచించారు.ముసాయిదా మాస్టర్ ప్లాన్‌పై ఎవరికైనా సందేహాలు, అభ్యంతరాలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా పారిశ్రామిక, వాణిజ్య, నివాస ప్రాంతాలను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. పట్టణ మౌలిక వసతుల మెరుగుదలకు మాస్టర్ ప్లాన్ ఎంతో కీలకమని పేర్కొన్నారు.కన్సల్టేటివ్ వర్క్‌షాప్‌లో డైరెక్టరేట్ ఆఫ్ టౌన్ ప్లానింగ్ అండ్ కంట్రీ ప్లానింగ్ ఏడీ అశ్విని పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ముసాయిదా మాస్టర్ ప్లాన్‌ను వివరించారు. పారిశ్రామిక, వాణిజ్య, నివాస జోన్లకు సంబంధించిన పటాలను, భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలను సమగ్రంగా వివరించారు. ముసాయిదా మాస్టర్ ప్లాన్‌పై పలువురు వ్యక్తం చేసిన సందేహాలను ఆమె నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దత్తాత్రి, వైస్ చైర్మన్ కుతిజా సిద్దికీ, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఏఎస్పీ సాయి కిరణ్, మున్సిపల్ కమిషనర్ సంతోష్ కుమార్, కౌన్సిల్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భూదాన్ భూములు, రీసర్వే, భూ భారతి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలి

- రాష్ట్ర భూపరిపాలన ప్రధాన కమిషనర్ లోకేష్ కుమార్

మంచిర్యాల,అక్టోబర్ 28,సత్యదీపిక ఉదయం :

భూదాన్ భూములు, రీ సర్వే, భూభారతి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలని భూ పరిపాలన ప్రధాన కమిషనర్ లోకేష్ కుమార్ అన్నారు. బుధవారం హైదరాబాద్ లోని భూ పరిపాలన ప్రధాన కమిషనర్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు (రెవెన్యూ), కలెక్టరేట్ పరిపాలన అధికారులతో భూధాన్ భూములు, రీ సర్వే ప్రక్రియ, కోర్టు కేసులు, భూ సేకరణ, జి.ఓ. 59, 76, 118 ల సంబంధిత పెండింగ్ దరఖాస్తులు, భూభారతి పెండింగ్ దరఖాస్తులు, విజిలెన్స్, ఇంటలిజెన్స్ కేసులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర భూపరిపాలన ప్రధాన కమిషనర్ మాట్లాడుతూ భూదాన్ భూములకు సంబంధించిన నివేదిక, భూముల రీసర్వే ప్రక్రియ పురోగతి, న్యాయస్థానాలలో పెండింగ్‌లో ఉన్న భూ సంబంధిత కేసులు, భూసేకరణ అంశాలపై జిల్లాల వారీగా సమీక్షించారు. యు ఎల్ సి భూములు, జి.ఓ. 59, 76, 118 కింద పెండింగ్‌లో ఉన్న క్రమబద్ధీకరణ దరఖాస్తుల స్థితిగతులను సమీక్షించి సంబంధిత దరఖాస్తులను పరిష్కరించేందుకు క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూ భారతి



కార్యక్రమంలో భాగంగా పాత, కొత్త పెండింగ్ దరఖాస్తులకు సంబంధించి క్షేత్రస్థాయిలో విచారణ చేసి, రికార్డులను అనుసరించి వేగవంతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. విజిలెన్స్, ఇంటెలిజెన్స్ విభాగాలకు సంబంధించిన కేసుల పురోగతి వేగవంతం చేయాలని, భూ పరిపాలనకు సంబంధించిన పెండింగ్ అంశాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, సంబంధిత రికార్డులను సక్రమంగా నిర్వహించి, నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు.

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో ఎంపిక చేసిన గ్రామాలలో రీ సర్వే పనులు సమర్థవంతంగా కొనసాగుతున్నాయని, భూభారతి పెండింగ్ దరఖాస్తులు నిబంధనల ప్రకారం నిర్ణీత గడువులోగా అధికారుల సమన్వయంతో పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎ.డి. శ్రీనివాస్, కలెక్టరేట్ పరిపాలనాధికారి శ్రీనివాసరావు దేశ్‌పాండే, బి, డి సెక్షన్ల సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో తాగునీటి సమస్య తలెత్తొద్దు !

- నీటి సరఫరాపై అప్రమత్తంగా ఉండాలి.. అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం

మొదటి పేజీ తరువాయి....



పబ్లిక్ పార్కులు, రోడ్ల శుభ్రతకు కూడా ట్రీటెడ్ వాటర్‌నే వాడాలన్నారు. భవన నిర్మాణంలో శుద్ధి చేసిన నీటినే వాడాలనే నిబంధనను కచ్చితంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.ప్రైవేట్ ఎస్టీపీల ఏర్పాటును ప్రోత్సహించాలని, డేటా సెంటర్లకూ శుద్ధి చేసిన నీటిని సరఫరా చేయాలని ఆదేశించారు.ఎస్టీపీల నిర్వహణకు సోలార్ విద్యుత్‌ను వినియోగించే అవకాశాలను పరిశీలించాలని రెడ్కో ఉన్నతాధికారులను ఆదేశించారు.ఎస్టీపీల్లో నీటి శుద్ధికి అత్యాధునిక సాంకేతిక ప్రమాణాలు పాటించాలని చెప్పారు. నీటి నాణ్యత విషయంలో ఏ మాత్రం రాజీ పడొద్దన్నారు. ప్రతి నీటిశుద్ధి కేంద్రం వద్ద ప్రత్యేక అధికారిని నియమించాలని, అన్ని ప్లాంట్లను కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానించి నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.ఈ కేంద్రాల పనితీరును ఎప్పటికప్పుడు హైడ్రా పర్యవేక్షించాలని చెప్పారు. ట్రీటెడ్ వాటర్ సరఫరా చేసే ట్యాంకర్లను ట్రాక్ చేసే వ్యవస్థను ఏర్పాటు చేయాలని, ఈ నీటి వినియోగంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.ట్రీటెడ్ వాటర్ కోసం ప్రత్యేక టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాలన్నారు. ఎస్టీపీల నిర్వహణ,ట్రీటెడ్ వాటర్ వినియోగానికి సంబంధించి నవంబర్ 1 నుంచి ఆదేశాలు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రస్తుతం 26 ఎస్టీపీల్లో ట్రీటెడ్ వాటర్‌ను గ్రీన్ ట్యాంకర్స్ ద్వారా పంపిణీ చేస్తున్నట్లు జలమండలి అధికారులు వివరించారు.వినియోగదారుల నుంచి కేవలం రవాణా రుసుం మాత్రమే వసూలు చేస్తున్నామని, నీటిని ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు.ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తో పాటు సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

పిల్లల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత: సీనియర్ సివిల్ జడ్జి పోరిక రవీందర్



ఖానాపూర్, అక్టోబర్ 28, సత్య దీపిక ఉదయం

నిర్మల్ మండలం మస్కాపూర్‌లోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సురక్షిత్ బచ్ పన్ అభియాన్‌లో భాగంగా అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రవీందర్ మాట్లాడుతూ పిల్లల హక్కుల పరిరక్షణ,వారి భద్రత సమాజంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని,చిన్నారులపై లైంగిక వేధింపులను అరికట్టేందుకు తీసుకొచ్చిన పోక్సో చట్టం 2012 గురించి,శిక్షల తీవ్రత గురించి విద్యార్థులకు వివరించారు. బాలలు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, అన్యాయం జరిగితే ధైర్యంగా ప్రశ్నించాలని సూచించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పిస్తూ అసౌకర్యంగా అనిపించే స్పర్శను వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు చెప్పాలని, భయపడి మౌనంగా ఉండవద్దని తెలిపారు. పాఠశాలకు వెళ్లేటప్పుడు, వచ్చేటప్పుడు అపరిచితులు ఇచ్చే తినుబండారాలు, బహుమతులు, లిఫ్ట్ లను తీసుకోవద్దని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పెద్దలకు సమాచారం ఇవ్వాలని హెచ్చరించారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారం, ఫోటోలను అపరిచితులతో పంచుకోవద్దని, ఆన్ లైన్ గేమింగ్ మోసాలు, సైబర్ బెదిరింపుల బారిన పడకుండా ఇంటర్నెట్ ను కేవలం విద్యావసరాలకే వాడుకోవాలని హితవు పలికారు. ఆపదలో ఉన్న చిన్నారుల కోసం చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్ 1098 మరియు పోలీస్ అత్యవసర నంబర్ 100కు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీ, ఎస్ఐ రాహుల్ గౌక్వాడ్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఖానాపూర్ బార్ అసోసియేషన్ సభ్యులు రాజశేఖర్,నరేంద్రనాథ్,అశోక్, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ దీప్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఢిల్లీలో 'ఇన్వెస్ట్ తెలంగాణ'కు సన్నాహాలు

- ఈ నెల 29న గ్లోబల్ సమ్మిట్ కర్టెన్ రైజర్..

విజయవంతం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం

హైదరాబాదు బ్యూరో,అక్టోబర్28, సత్యదీపిక ఉదయం :



ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు సంబంధించి ఈ నెల 29న ఢిల్లీలో నిర్వహించే కర్టెన్ రైజర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ భారత్ ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో నిర్వహించనున్న గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు.గ్లోబల్ సమ్మిట్ ద్వారా ఔత్సాహిక పారిశ్రామిక పెట్టుబడిదారులు, వ్యాపారవేత్తలతో సమావేశాలు, రక్షా ఎక్స్‌పో,ఇండియా జాయ్ ఈవెంట్లపై ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు.గ్లోబల్ సమ్మిట్ నిర్వహణతో తెలంగాణ ప్రతిష్ఠ ప్రపంచస్థాయిలో మరింతగా పెరిగే అవకాశం ఉంటుందని, నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. నవంబర్ మొదటి వారంలోగా ప్రణాళికలను ఖరారు చేసుకుని పలు దేశాలు, రాష్ట్రాల నుంచి వచ్చే సీఈఓలు, ప్రతినిధులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.టెక్నాలజీ, ఫార్మా, ఏరోస్పేస్ తదితర రంగాల్లో గొప్ప విజయాలు సాధించిన వివిధ రంగాల ప్రముఖులు, అతిథులకు చాటిచెప్పే విధంగా హైదరాబాద్ నగరవ్యాప్తంగా ప్రచార ఏర్పాట్లు చేయాలన్నారు. నగరంలో పలు చోట్ల డ్రోన్ ఆధారిత ప్రచారం చేపట్టాలన్నారు. క్లైమేట్ చేంజ్, ఏఐ రంగాలకు చెందిన ప్రపంచస్థాయి ప్రముఖులను గ్లోబల్ సమ్మిట్‌కు ఆహ్వానించాలని చెప్పారు. AVGC(యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్) రంగానికి సంబంధించి ప్రత్యేకంగా చేస్తున్న ఏర్పాట్ల గురించి అధికారులు వివరించారు. తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా గ్లోబల్ సమ్మిట్ ఆవరణలో డిజైన్ల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కాకతీయ కళాతోరణం, రామప్ప ఆలయం డిజైన్లకు ప్రాముఖ్యతను ఇవ్వాలన్నారు.బతుకమ్మ పండుగ గురించి అతిథులు తెలుసుకునేలా ప్రత్యేకంగా డిజైన్లు, ఏర్పాట్లపై అధికారులు వివరించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుతో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

పాత్రికేయులు లేని సమాజం చీకటిమయం

-రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ పురుషోత్తం -ఘనంగా ఐఎఫ్ డబ్ల్యూజే 76 వ వ్యవస్థాపక వేడుకలు





హైదరాబాద్, అక్టోబర్ 28, సత్యదీపిక ఉదయం

మనిషి కి ప్రాణవాయువు ఎలాగో... సమాజానికి జర్నలిజం, జర్నలిస్టులు కూడా అలాగే అని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటిక్యాల పురుషోత్తం అన్నారు. సూర్యుడు లేని సమాజం ఏ విధంగా ఉంటుందో జర్నలిస్టులు లేని సమాజం కూడా అదే విధంగా ఉంటుందని అన్నారు.జర్నలిస్టులు సమాజానికి దిశా నిర్దేశం చేసే వారని, అటువంటి జర్నలిస్టులు నేడు అత్యంత దయనీయమైన స్థితిలో ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం హైదరాబాద్ లోని చిక్కడపల్లి లో గల త్యాగరాయ గాన సభలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) 76వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని పలువురు సీనియర్ పాత్రికేయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ పురుషోత్తం మాట్లాడుతూ,పాత్రికేయులు సమాజానికి వెలుతురులాంటి వారని, పాత్రికేయులే లేకపోతే సమాజం చీకటిమయమవుతుందని అన్నారు.ఒకప్పుడు పత్రికలు, పాత్రికేయులంటే సమాజానికి, ప్రభుత్వాలకు దిశా నిర్దేశం చేసే స్థాయిలో ఉండేదని, కానీ ప్రస్తుతం రాజకీయ నాయకులు, పాలకులు జర్నలిస్టులను పావులుగా వాడుకుంటున్నారే తప్ప జర్నలిస్టుల సంక్షేమం కోసం ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల విషయమై చాలా నిర్లక్ష్యం చేశాయని, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం సుముఖంగా ఉన్నారని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం తనవంతు బాధ్యతగా అన్ని విధాలుగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాననిన్నారు. మీడియా సంస్థలు, విద్యా, వైద్య సంస్థలు చదువుకున్న వారి చేతిలో లేవని, కేవలం పెట్టుబడిదారుల చేతుల్లో మాత్రమే ఉన్నాయని, అందుకే సమాజంలో ఇటు పత్రికలకు అటు జర్నలిస్టులకు విలువలు లేకుండా పోయాయని విమర్శించారు. గతంలో పత్రికలు నిజాలు మాత్రమే రాసేవని, పత్రికలో అగ్గిపెట్టెంత వార్త వస్తే ఎంతో స్పందన వచ్చేదని, ప్రస్తుతం నిజాలు రాసే పత్రికలు కరువయ్యాయని అన్నారు. సమాజం కోసం నిరంతరం శ్రమించే జర్నలిస్టులకు సంక్షేమ ప్రయోజనాలు సమకూర్చకపోవడం దారుణమని అన్నారు. సమాజంలో ప్రతి ఒక్క రంగానికి ఏదో ఒక లబ్ధి చేకూరుస్తున్న ప్రభుత్వాలు జర్నలిస్టుల సంక్షేమాన్ని విస్మరించడం చాలా బాధాకరమని అన్నారు. నిరంతరం ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించడంలో ముందున్న జర్నలిస్టులు తమ సమస్యలను తాము పరిష్కరించుకోవడంలో విఫలమవుతున్నారని అన్నారు. జర్నలిస్టులకు భూములేవు, జాగలు లేవు, హెల్త్ కార్డులు లేవు, సంక్షేమ పథకాలు లేవని అన్నారు. ప్రతి ఒక్క జర్నలిస్టు సంఘటితంగా తమ యూనియన్ల హయాంలో ఉద్యమించి హక్కులను సాధించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రొఫెసర్ గా తనకు జర్నలిస్టుల తో విడదీయరాని అనుబంధం ఉందని, తెలంగాణ ఉద్యమ సమయం లో సైతం జర్నలిస్టులతో కలిసి పోరాడిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని, అందుకే జర్నలిస్టుల కష్ట సుఖాలు తనకు తెలుసని ప్రొఫెసర్ పురుషోత్తం అన్నారు. ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ 76వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సీనియర్ పాత్రికేయులను సన్మానించడం అభినందనీయమని, ఇది సమాజంలో మంచి సాంప్రదాయమని అన్నారు. సమాజానికి విశిష్ట సేవలందించిన సీనియర్ పాత్రికేయులను మర్చిపోకుండా గౌరవించుకోవాలని, ఈ సాంప్రదాయం ఇకముందు కూడా ఇలాగే కొనసాగాలని అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య మాట్లాడుతూ, దేశంలో జర్నలిస్టుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న ఏకైక మొదటి యూనియన్ ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం అని అన్నారు. జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం సాధన కై దేశవ్యాప్తంగా పోరాడుతుందని, అదేవిధంగా రిటైర్డ్ పాత్రికేయుల కోసం జాతీయ పెన్షన్ పథకం,జాతీయ మీడియా కమిషన్ ఏర్పాటు కోసం ఉద్యమిస్తుందని అన్నారు. ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ సంఘానికి అనుబంధంగా ఉన్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో బలోపేతమై త్వరలో జర్నలిస్టుల సమస్యలపై కార్యాచరణ ప్రకటిస్తుందని మామిడి సోమయ్య వెల్లడించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు టి. ఉడయవర్లు, నందిరాజు రాధాకృష్ణ, అద్దంకి శ్రీరామ కుమార్, సిబి లక్ష్మి, యర్రమిల్లి రామారావు తదితరులను ఘనంగా సన్మానించి మెమెంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, నేషనల్ కౌన్సిల్ మెంబర్ కుంచం శ్రీనివాస్, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి.రవి కుమార్, కో- కన్వీనర్లు శ్రీనివాస్ గౌడ్, ఎం. రవికుమార్, రాష్ట్ర నాయకులు పి.ఆనందం, కె.పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల వినియోగానికి
వ్యతిరేకంగా భారీ ర్యాలీ

బెల్లంపల్లి, అక్టోబర్ 28, సత్యదీపిక ఉదయం

బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ కో ఎడ్యుకేషన్ జూనియర్ కళాశాల, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ అవునూరి అంజయ్య మాట్లాడుతూ 70 శాతం యువత ఉన్న భారతదేశాన్ని నిర్వీర్యం చేసే నార్కో టెర్రరిజం వంటి అంతర్జాతీయ కుట్రలో భాగంగానే మాదకద్రవ్యాల సరఫరా జరుగుతుందని, యువత దీనిని గుర్తించి మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ సమాజంలో అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించారు. ఆరోగ్య కరమైన జీవన శైలిని అనుసరించాలని, వ్యసనాలకు యువత బానిసలు కావద్దని సూచించారు. అనంతరం విద్యార్థులు మాదకద్రవ్యాల వ్యతిరేక నినాదాలతో బెల్లంపల్లి బస్తీలోని కళాశాల ఆవరణ నుండి మార్కెట్ వరకు ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో మాదకద్రవ్యాల పట్ల అవగాహన పెంపొందించడంతో పాటు, నషాముక్త్ భారత్ లక్ష్య సాధనకు కృషి చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ బెల్లంపల్లి డివిజన్ బాధ్యులు లక్ష్మీనారాయణ, గజెల్లి మోహన్, సామాజిక సేవకుడు వేల్పుల రాజేందర్ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



భూ సంబంధిత పెండింగ్ దరఖాస్తులను
నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మొదటి పేజీ తరువాయి...



జి.ఓ. నంబర్ 59, 76 లకు సంబంధించి ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణ ప్రక్రియను ప్రారంభించి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, భూ భారతి పోర్టల్ ద్వారా అందిన పాత, కొత్త ఫార్మాట్లలోని పెండింగ్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారించి, సంబంధిత రికార్డుల ఆధారంగా వేగవంతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా పాత ఫార్మాట్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను నవంబర్ 10వ తేదీలోగా పరిష్కరించాలని తెలిపారు. కల్యాణలక్ష్మి/షాదీ ముబారక్ పథకానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

అంతకుముందు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ), జిల్లా గణాంక/ప్రణాళిక అధికారి పాపయ్య లతో కలిసి డైరెక్టరేట్ ఆఫ్ సెన్సస్ ఆపరేషన్స్ రాష్ట్ర కన్సల్టెంట్ కె. కృష్ణయ్య, మాస్టర్ ట్రైనర్ శరణ్య ఆధ్వర్యంలో ఛార్జ్ అధికారులు, అదనపు ఛార్జ్ అధికారులకు నిర్వహించిన జనగణన సంబంధిత 2 రోజుల శిక్షణ కార్యక్రమం ముగింపు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనగణన నిర్వహణకు సంబంధించి శిక్షణలో ఏవైనా సందేహాలు ఉంటే శిక్షకులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. జనగణన ప్రక్రియ ప్రారంభమయ్యే నాటికి అవసరమైన అన్ని వివరాలు, రికార్డులతో సిద్ధంగా ఉండాలని, సంబంధిత అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ముందస్తు సన్నద్ధతతో ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌టీపీపీలో ఆక్టోపస్ మాక్ డ్రిల్

జైపూర్, అక్టోబర్ 28 సూర్య మేజర్ న్యూస్ జైపూర్‌లోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ (ఎస్‌టీపీపీ)లో బుధవారం ఆక్టోపస్ యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ ఆధ్వర్యంలో మాక్ డ్రిల్ నిర్వహించారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,ఆక్టోపస్ ఉన్నతాధికారుల పర్యవేక్షణలో కమాండోలు అత్యాధునిక ఆయుధాలతో ఈ విన్యాసాల్లో పాల్గొన్నారు.విద్యుత్ ప్రాజెక్టులపై ఉగ్రవాదులు లేదా అసాంఘిక శక్తులు దాడులకు పాల్పడితే సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు భద్రతా సిబ్బందిని సన్నద్ధం చేయడమే ఈ మాక్ డ్రిల్ ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. భద్రతా లోపాలను గుర్తించడంతో పాటు స్థానిక పోలీసులు, సీఐఎస్ఎఫ్,ప్లాంట్ సిబ్బంది మధ్య సమన్వయాన్ని పెంపొందించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్, జైపూర్ ఏసీపీ ఆర్.వెంకటేశ్వర్లు, సీఐ నవీన్ కుమార్, ఎస్ఐ భూమేష్‌తో పాటు పోలీసు, ఆక్టోపస్,సీఐఎస్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

